

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 30,జూన్ 2024 | 16 పేజీలు



## ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలి



జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ 9లో..

## తీగ లాగితే కదలనున్న డొంక



TENTATIVE VACANCIES AS ON 01.06.2024 - NALGONDA DIST.

| S.No | Mandal Name | School Code | School Name | Category Of post | Medium of School | Type of Vacancy | No of Vaca | CAT | MNGT | HRA | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 229 | CHINTHAPALLE | 36291301701 | MPPS CHINTHAPALLY | Secondary Grade Teacher | TELUGU | 8 YEARS | 1 | PS | LB | III | |
| 230 | CHINTHAPALLE | 36291301702 | MPPS CHINTHAPALLY X ROAD | Secondary Grade Teacher | TELUGU | 8 YEARS | 1 | PS | LB | III | |
| 231 | CHINTHAPALLE | 36291301702 | MPPS CHINTHAPALLY X ROAD | Secondary Grade Teacher | TELUGU | CLEAR | 1 | PS | LB | III | |
| 232 | CHINTHAPALLE | 36291301703 | MPUPS UM CHINTHAPALLY | Secondary Grade Teacher | URDU | CLEAR | 1 | UPS | LB | III | |
| 233 | CHINTHAPALLE | 36291301801 | MPUPS HOMANTHALAPALLY | Secondary Grade Teacher | TELUGU | 8 YEARS | 1 | UPS | LB | III | |
| 234 | CHINTHAPALLE | 36291301801 | MPUPS HOMANTHALAPALLY | Secondary Grade Teacher | TELUGU | 8 YEARS | 1 | UPS | LB | III | |
| 235 | CHINTHAPALLE | 36291301801 | MPUPS HOMANTHALAPALLY | Secondary Grade Teacher | TELUGU | 8 YEARS | 1 | UPS | LB | III | |
| 236 | CHINTHAPALLE | 36291301802 | MPPS BOTIMEEDI THANDA | Secondary Grade Teacher | TELUGU | 8 YEARS | 1 | PS | LB | | |
| 237 | CHINTHAPALLE | 36291301802 | MPPS BOTIMEEDI THANDA | Secondary Grade Teacher | TELUGU | CLEAR | 1 | PS | LB | III | |
| 238 | CHINTHAPALLE | 36291301805 | MPPS POLEPALLY RAMNAGAR | Secondary Grade Teacher | TELUGU | 8 YEARS | 1 | PS | LB | III | |
| 239 | CHINTHAPALLE | 36291301805 | MPPS POLEPALLY RAMNAGAR | Secondary Grade Teacher | TELUGU | 8 YEARS | 1 | PS | LB | III | |
| 240 | CHINTHAPALLE | 36291301901 | MPPS ANAJIPUR | Secondary Grade Teacher | TELUGU | CLEAR | 1 | PS | LB | III | |
| 241 | CHINTHAPALLE | 36291302001 | MPPS MALLAREDDYPALLY | Secondary Grade Teacher | TELUGU | 8 YEARS | 1 | PS | LB | III | |
| 242 | CHINTHAPALLE | 36291302001 | MPPS MALLAREDDYPALLY | Secondary Grade Teacher | TELUGU | 8 YEARS | 1 | PS | LB | III | |
| 243 | CHINTHAPALLE | 36291302003 | MPPS KORRA MANSINGH THANDA | Secondary Grade Teacher | TELUGU | 8 YEARS | 1 | PS | LB | III | |
| 244 | CHINTHAPALLE | 36291302003 | MPPS KORRA MANSINGH THANDA | Secondary Grade Teacher | TELUGU | 8 YEARS | 1 | PS | LB | III | |
| 245 | CHINTHAPALLE | 36291302003 | MPPS KORRAMAN SINGH THANDA | Secondary Grade Teacher | TELUGU | CLEAR | 1 | PS | LB | III | Exp by Accident |
| 246 | CHINTHAPALLE | 36291302004 | MPPS BOTYA THANDA | Secondary Grade Teacher | TELUGU | CLEAR | 1 | PS | LB | III | |
| 247 | CHINTHAPALLE | 36291302201 | MPPS THEEDED | Secondary Grade Teacher | TELUGU | 8 YEARS | 1 | PS | LB | III | |
| 248 | CHINTHAPALLE | 36291302201 | MPPS THEEDED | Secondary Grade Teacher | TELUGU | 8 YEARS | 1 | PS | LB | III | |
| 249 | CHINTHAPALLE | 36291302201 | MPPS THEEDED | Secondary Grade Teacher | TELUGU | CLEAR | 2 | PS | LB | III | |

16లో..

- విద్యాశాఖను కుదిపేసిన వార్త కథనం
- కథనానికి స్పందించిన కలెక్టర్ నారాయణరెడ్డి
- పూర్తి నివేదికను సమర్పించాలని డిఈవోకు ఆదేశాలు
- చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు పడరాని పాట్లు
- వివరాలపై ఆరా తీస్తున్న రాష్ట్ర విద్యాశాఖ అధికారులు

# బకాయిలు బరాబర్ చెల్లించాలి



2లో..

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

ప్రతి సంవత్సరం ప్రభుత్వం రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసుకుని మర ఆడించి ఇవ్వమని మిల్లర్లకు ఇస్తారు. నిర్ణయించిన గడువులోపు సీఎంఆర్ చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారు. పలు పర్యాయాలు ఇచ్చిన గడువును పొడిగిస్తున్నప్పటికీ సీఎంఆర్ బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుండడంతో ప్రభుత్వము సీరియస్‌గా తీసుకుంది. రాష్ట్రంలో మూడేళ్లుగా పౌరసరఫరాల సంస్థలకు సీఎంఆర్ ఇవ్వకుండా ముప్పు తిప్పలు పెడుతున్న డిఫాల్ట్ మిల్లర్లకు మరో అవకాశం కల్పించారు. మరో 90 రోజులు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయం తీసుకుంది.

- అవసరమైతే ఆర్ఆర్ యాక్ట్
- ఇప్పటికే పలువురు మిల్లర్లకు నోటీసులు జారి
- బకాయిల చెల్లింపునకు మరో 90 రోజుల గడువు
- ఉత్తర్వులు జారీ చేసిన అధికారులు
- గడువులోపు చెల్లించకపోతే కఠిన చర్యలు

## హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్న అధికారులు

- ఆగని విద్యుత్ ప్రమాదాలు
- రోడ్డున పడుతున్న అనేక కుటుంబాలు
- యమపాశాలుగా వేలాడుతున్న లూస్‌లైన్‌లు
- రక్షణ లేని వివిధ ట్రాన్స్‌ఫార్మర్‌లు
- దృష్టి సారించని ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు





2లో..



**భువనగిరి, ప్రభాతవార్త :** వర్షాకాలం వచ్చిందంటే ఏ మూలన విద్యుత్ ప్రమాదం జరుగుతుందో ? ఏ చోట మూగజీవాలు మృత్యువాత పడుతాయో ..? ఎక్కడ ఎవరు విద్యుత్ షాక్‌తో ప్రాణాలు కోల్పోతారోనన్న భయం వెంటాడుతూనే ఉంది. ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు సంఘటనలు జరిగినప్పుడే హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

## ధరణి పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం



9లో..

ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూన్ 29:
శనివారం నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో ధరణి సమస్యలు, పరిష్కారాలపై రెవెన్యూ శాఖ ప్రిన్సిపాల్, సెక్రెటరీ సీసీఎల్ఏ ఇంచార్జ్ నవీన్ మిట్టల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్న అధికారులు

మొదటి పేజీ తరువాయి

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఏ కొద్ది పాటి వర్షం వచ్చినా ఎక్కడా ఏదో ఒక చోట విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. లూజ్‌లైన్లు, విద్యుత్‌షాక్‌తో కూడిన సపోర్టింగ్ వైర్లు, ఐరన్ స్థంబాలతో పాటు ఉద్యోగుల మధ్య సమన్వయ లోపంతో తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. దశాబ్దాల కింద లాగిన విద్యుత్ వైర్లు అనేక గ్రామాల్లో దండెం తీగల్లా వేలాడి నిత్యం యమగండాన్ని తలిపిస్తున్న సంఘటనలు ఉన్నా వాళ్ళపై దృష్టి సారించాల్సిన ట్రాన్స్‌కో అధికారులు మెటీరియల్ లేనందున తామ ఏమీ చేయలేమంటూ చేతులెత్తేస్తున్నారు. ఫలితంగా ఇటీవల అడ్డగూడూరు, గుండాల, రాజాపేట, ఆలేరు, బొమ్మలరామారం, మోటకొండూర్, యాదగిరిగుట్ట మండలాల్లో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుని నిండు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు సైతం లేకపోలేదు. మోటకొండూర్ మండలంలో ఏ చిన్నపాటి వర్షం వచ్చినా, గాలిదుమ్ము వచ్చినా ఆ రోజంతా మండలం మొత్తం అంధకారంలో నిలిచిపోవాల్సిందే. గుండాల మండలంలో తరుచూ విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా ఏ.బీ స్విచ్‌లు లేకుండా నేరుగా విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్లకు ఏ.బీ స్విచ్‌లను అమర్చడానికి ట్రాన్స్‌కో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారని, ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలు ఆ శాఖ పనితీరుపై దుమ్మెత్తిపోస్తున్నారు. గుండాల మండలం, సుద్దాల గ్రామంలో మబ్బురాములు, మండకొత్తపల్లిలో కొమురయ్య, పెద్దపడిశాలలో రావులమల్లేశం, సీతారాంపురం గ్రామంలో ఇందిరాల పద్మ, వస్తాకొండూర్ గ్రామంలో సుంకరి మహేష్‌తో పాటు మరికొంతమంది ఇటీవల విద్యుత్ శాఖకు గురై నిండు ప్రాణాలు కోల్పోయారు. ఇదే పరిస్థితి యాదాద్రి జిల్లా పరిధిలోని మరికొన్ని గ్రామాల్లో చోటుచేసుకున్నాయి. 2018 -2019 నుంచి, 2023 -2024 మధ్యకాలంలో జిల్లాలో సుమారుగా విద్యుత్ ప్రమాదానికి గురై నిండు ప్రాణాలు కోల్పోయారు. 2023 -2024 సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో సుమారుగా 54 మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు 80 మూగజీవాలు చనిపోయాయి. అడ్డగూడూరు మండలంలో ఇటీవల తరుచూ విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుంటుండడంతో వెల్దెవి గ్రామానికి చెందిన పిల్లి వెంకన్న అనే రైతుకు చెందిన పాడిగేదె, ధర్మారం గ్రామానికి చెందిన కప్పల వెంకన్నకు చెందిన పాడిగేదె విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే చనిపోవడంతో బాధిత కుటుంబాలు బోరున విలపించారు. గుండాల మండలం పెద్దపడిశాల గ్రామానికి చెందిన నత్తి కృష్ణకు చెందిన పాడిగేదె, తుర్కలాషాపురం గ్రామానికి చెందిన వీరబోయిన రాములుకు చెందిన పాడిగేదె విద్యుత్‌వైరు తెగి చనిపోయాయి. నిత్యం ఏదో ఒక చోట నిండు ప్రాణాలు విద్యుత్ ప్రమాదాలు పొట్టన పెట్టుకుంటున్న రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కంచెలు ఏర్పాటు చేసినా దాఖలాలు మచ్చుకైనా కనిపించడం లేదు. మూగజీవాలు మేత కోసం వెళ్ళి ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద విద్యుత్ ప్రమాదాలకు గురై రోజుకు ఏదో ఒక చోట పాడిసంపద చనిపోతున్నా కనికరం చూపే నాథుడే కరువయ్యారు. ఇదిలా ఉండగా ... ఒకే ఫీడర్ నుంచి ఎల్.టీ.,డొమెస్టిక్ వైర్లు ఒకే స్థంభం గుండా విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో ఇటీవల గుండాల మండలంకు చెందిన ఒక యువకుడు విద్యుత్ ప్రమాదాలకు గురై తృటిలో ప్రాణాపాయం నుంచి బయట పడ్డ సంఘటనతో అయినా ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రమాదం అంచున ఉన్న విద్యుత్ వైర్లను తొలగించడానికి సాహసం చేయడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ప్రతి సంవత్సరం మే మొదటివారంలో విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నారే తప్ప వర్షాకాలానికి ముందే గ్రామాల వారీగా ప్రమాదం అంచున ఉన్న విద్యుత్ వైర్లను, ట్రాన్స్‌ఫార్మర్లను తెప్పించి అందుకు అవసరమైన సామాగ్రిని తెప్పించి మరమ్మత్తు పనులు చేపట్టాల్సిన అధికార యంత్రాంగం అటువైపు దృష్టి సారించడం లేదనే విమర్శలు లేకపోలేదు. జిల్లా వ్యాప్తంగా అనేక ట్రాన్స్‌ఫార్మర్లకు ఏ.బీ. స్విచ్‌లులేకపోవడంతో నేరుగా విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో వ్యవసాయ పంపు సెట్ల వద్ద ఏ చిన్న సాంకేతిక సమస్యలు తలెత్తినా ఎల్.సీ తీసుకోవాల్సిన వాతావరణం నెలకొన్నప్పటికి కొంతమంది రైతులు మరమ్మత్తులు చేయడానికి సహాయం చేస్తే ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఉన్నాయి. జిల్లా పరిధిలో 4,32,760 విద్యుత్ వినియోగదార్లు ఉండగా, 34,081 ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి విద్యుత్ సరఫరా జరుగుతుంది. ఇందులో 6924 సింగిల్ ఫేజ్, 27,157 త్రిఫేజ్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. ఇందులో అత్యధిక ట్రాన్స్‌ఫార్మర్లకు ఏ.బీ. స్విచ్‌లు అమర్చడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సంఘటనలు జరిగినప్పుడే చేసే హడావుడికి కాకుండా శాశ్వతంగా విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా గ్రామాల వారీగా క్షేత్రస్థాయిలోని సిబ్బందిచే విద్యుత్ ప్రమాదాలను గుర్తించి అందుకు అవసరమైన సామాగ్రి కొరకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి విద్యుత్ ప్రమాదాలతో నిండు ప్రాణాలు కోల్పోకుండా ప్రత్యామ్నాయ చర్యలు ఏ మేరకు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.



## భద్రాద్రి రామయ్య సేవలో ప్రముఖులు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారిని శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి ఏ.వీ.రవీంద్రబాబు, సీఆం 'పీఎఫ్ డీజీ సూరాజ్‌పాల్‌వర్మలు దర్శించుకున్నారు.దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న అధికారులు, అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో మేళతాళాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, కత్తి శ్రీనివాస్ శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. హై కోర్టు న్యాయమూర్తి వెంట భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు, డీజీ వెంట సీఆర్‌పీఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య సన్నిధిలో నిర్వహించే నిత్యాన్నధాన పథకానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శనివారం పలువురు భక్తులు విరాళాలు సమర్పించారు. ఖమ్మం పట్టణానికి చెందిన ఎస్.భాస్కరరావు రూ.లక్ష అందజేయగా, హైద్రాబాద్‌లోని ప్రగతినగర్‌కు చెందిన ఆర్.పద్మనాధరావు, సుభద్రత దంపతులు రూ.50వేల విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబాకు సమర్పించారు. అనంతరం శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిపజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

# బకాయిలు బరాబర్ చెల్లించాలి

మొదటి పేజీ తరువాయి

పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్ ఉత్తర్వులు జారీ చేశారు. 2019-20, 2020-21 యాసంగి సీజన్‌తో పాటు 2021-22 వానాకాలం, యాసంగి, 2022-23 వానాకాలం సీజన్ సీఎంఆర్ బకాయిలకు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇదే చివరి అవకాశం అని అధికారులు పేర్కొన్నారు. ఇచ్చిన గడువులోపు సీఎంఆర్ ఇవ్వకుండా జాబ్ ఏం చేస్తే డిఫాల్ట్ మిల్లర్లపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సీఎంఆర్ బకాయిలు పెద్ద మొత్తంలో ఉన్నాయి. మిల్లర్ల నుండి కోట్ల రూపాయలు బకాయిలు రాబట్టేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైతే ఏసీబీని కూడా రంగంలోకి దించేందుకు సిద్ధమవుతున్నారు. సీఎంఆర్ బకాయిలు చెల్లించకపోతే కఠిన చర్యలు ఉంటాయని హైకోర్టు తీవ్రంగా మందలించిన సంగతి తెలిసిందే. ఆర్ఆర్ యాక్టును అమలు చేయనున్నారు. ఇంతకుముందు ఆర్ఆర్ యాక్ట కింద పలువురు రైస్ మిల్లర్లకు నోటీసులు కూడా జారీ చేశారు. ఆర్ఆర్ యాక్ట్ ప్రయోగించవద్దని సూర్యాపేట జిల్లాకు చెందిన పలువురు మిల్లర్లు కోర్టును ఆశ్రయించారు. విచారణలో భాగంగా రాష్ట్ర హైకోర్టు మిల్లర్ల వ్యవహారంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. సీఎంఆర్ అప్పగించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మిల్లర్లపై కేసులు పెట్టినప్పటికీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

దీంతో రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రయోగించాల్సిందేనని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో రైస్ మిల్లర్లు సీఎంఆర్ అప్పగించే విషయంలో ఇక ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన కఠిన చర్యలు తప్పవు. ఇచ్చిన గడువులోపు సీఎంఆర్ ఇచ్చేందుకు వెనకాడే పరిస్థితి కనిపించడం లేదు. రాష్ట్రంలో ఎక్కువ శాతం సూర్యాపేట జిల్లాలోనే సీఎంఆర్ అప్పగించే విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. గత నెలలో ఇరువురు మిల్లర్లపై కేసులు కూడా నమోదు చేశారు. కొంతమందికి నోటీసులు జారీ చేశారు.

అయినప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ప్రభుత్వము సీరియస్‌గా తీసుకుంది. గత ప్రభుత్వము పట్టనట్లుగా వివరించడంతో కోట్ల రూపాయల సీఎంఆర్ బకాయిలు పేరుకుపోయాయి. ప్రస్తుతము బకాయిలను రికవరీ చేయాలంటే అధికారులు, ప్రభుత్వానికి పెద్ద సమస్యగా మారింది. కోదాడలో కూడా పలువురు మిల్లర్లకు ఆర్ఆర్ యాక్ట్ కింద నోటీసులు జారీ చేశారు. దీంతో నోటీసు అందుకున్న మిల్లరు కోర్టును ఆశ్రయించడంతో విచారణ సందర్భంగా వాస్తవాలు బయటికి వచ్చాయి. దీంతో సీఎంఆర్ అప్పగించని మిల్లర్లలో ఆందోళన ప్రారంభమైంది. పూర్తిగా అధ్యయనం చేసిన కోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఈ క్రమంలో 90 రోజుల్లో బకాయిలు చెల్లించాలని సివిల్ సప్లై ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇక మిల్లర్లు తప్పుకోవడానికి అవకాశం లేదు. బకాయిలు అప్పగించకపోతే కేసులు పాలు కాక తప్పదు. అధికారుల బాధ్యతారాహిత్యము కనిపిస్తుంది. దీంతో ఇకనుంచి అధికారులు బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. విషయము కోర్టు దాకా వెళ్లడంతో ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకొని అధికారులను పురమాయించి సీఎంఆర్ బకాయిల వసూళ్లను గడువులోపు చేసేలా అన్ని రకాల చర్యలు తీసుకోనుంది.

మిల్లర్లపై ఒత్తిడి తెచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఆయా జిల్లాల స్థాయిలో కలెక్టర్లు కూడా అధికారులు, మిల్లర్లతో సమావేశాలను నిర్వహించి కదలిక తీసుకొచ్చేలా ప్రణాళికను రూపొందిస్తున్నారు. మిల్లర్లను హెచ్చరించనున్నారు. ఇది ఇలా ఉండగా 2023-24 వానాకాలం సంబంధించి మార్చి 22 వరకు సీఎంఆర్ తక్కువ శాతం చెల్లించారు. సూర్యాపేట జిల్లాలో ఒక శాతం, నల్లగొండ జిల్లాలో 11శాతం, యాదాద్రి భువనగిరి జిల్లాలో 8 శాతం మాత్రమే సీఎంఆర్ అప్పగించినట్లు సమాచారం. ఆ తర్వాత కూడా పెద్దగా సీఎంఆర్ అప్పగించకపోవడంతో ఆయా జిల్లాల కలెక్టర్లు మిల్లర్లకు తరచుగా సూచిస్తున్నారు. సమావేశాలు నిర్వహించి ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇక మాత్రం గడువులోపు సీఎంఆర్ అప్పగించకపోతే మిల్లులను బ్లాక్లిస్టులో పెట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇక నుంచి కఠిన నిర్ణయాలను, విధానాలను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. సెక్యూరిటీ డిపాజిట్ గాని, బ్యాంకు గ్యారెంటీ కానీ లేకుండా వేల కోట్ల రూపాయల విలువచేసే ధాన్యాన్ని మిల్లర్లకు అప్పగించే విధానానికి స్వస్తి పలకాని ప్రభుత్వము భావిస్తుంది. ధాన్యం ఇచ్చేటప్పుడు మిల్లర్ల నుండి సెక్యూరిటీ డిపాజిట్ తీసుకోవాలని, సీఎంఆర్ అప్పగించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించే మిల్లర్లను బ్లాక్ లిస్టులో పెట్టేందుకు నిర్ణయం తీసుకుంటున్నారు.

పలు రాష్ట్రాల్లో సెక్యూరిటీ డిపాజిట్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నందున తెలంగాణ రాష్ట్రంలో కూడా సదరు విధానాలను అమలు చేసేలా ప్రభుత్వము కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుంది. సెక్యూరిటీ డిపాజిట్ తీసుకోవడంతో మిల్లర్లలో జవాబుదారితనం పెరుగుతుంది. ధాన్యం కొనుగోళ్ల కోసం చేసే అప్పులు కూడా కొంతవరకు తగ్గుతాయి. ఏది ఏమైనప్పటికీ సీఎంఆర్ బకాయిలు పూర్తిస్థాయిలో వసూలు చేసేందుకు ప్రభుత్వము, అధికారులు కంకణం కట్టుకున్నారు. మిల్లర్లు మాత్రం ఇక తప్పించుకునే అవకాశం లేదు.

## మావోలకు వ్యతిరేకంగా వెలసిన పోస్టర్లు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో శనివారం మావోలకు వ్యతిరేకంగా పలు ప్రధాన కూడళ్లల్లో వాల్‌పోస్టర్లు వెలిసాయి. ములుగు జిల్లా వెంకటాపురం మండలం చొక్కాల గ్రామానికి చెందిన కొంతమంది ఈ నెల 13వ తేదీన సమీప అడవిలో ఉన్న బెల్లం మల్లన్న స్వామిని దర్శించుకోవడానికి కాలినడకన వెళ్తే క్రమంలో మార్గ మధ్యలో కర్రిగుట్టల వద్ద మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలడంతో ద్రా సునీత అనే మహిళకు తీవ్రగాయాలు అయ్యాయని, ఈ ఘటనలో ఆమె ఎడమ కాలు ఛిద్రమైందని క్షతగాత్రురాలిని సుమారు 25 కిలోమీటర్ల దూరం డోలీలో తీసుకుని వచ్చి ఆసుపత్రికి తరలించారని మావోయిస్టుల స్వార్ధ ప్రయోజనాల కోసం అమాయక పేద ప్రజలు బలవుతున్నారని, ఐఈడీ బూబీట్రాప్, లను పోలీసుల కోసం కాకుండా అమాయక ఆదివాసీ పేద ప్రజల కోసం పెట్టి వారిని అడవికి అడవికి దూరం చేయాలని చూస్తున్నారని అందులో పేర్కొన్నారు. నిజ నిర్ధారణ పేరుతో హడావుడి చేసే ప్రజాసంఘాలు ద్రా సునీత విషయంలో ఎందుకు స్పందించడం లేదని మహిళల గురించే మాట్లాడే మహిళ సంఘాలు, సాటి మహిళలపై జరిగిన దాడిపై నోరు మెదపకపోవడం బాధాకరమని ఆ పోస్టర్లలో పేర్కొన్నారు.

# రెచ్చిపోతున్న కేబుల్ వైర్ల దొంగలు

## కాచారాం, శుక్రతండా గ్రామాలలో 130మీటర్ల వైర్లు చోరీ చేసిన దొంగలు



*దేవరకొండ, జూన్ 29, ప్రభాతవార్త:*
దేవరకొండ మండల పరిధిలోని కాచారం, శుక్రతండా గ్రామాల శివార్లలో ఉన్న 4వ్యవసాయ బోరుబావుల దగ్గర నుంచి బుధవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు కేబుల్ వైర్లను చోరీచేసిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. వాన కాలంలో వరి పంటల సాగు కోసం పోసుకున్న వరి తూకాలకు నీరందే సమయంలో దొంగలు విలువైన కేబుల్ వైర్లను కత్తిరించుకొని పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవడంతో పాటు ఆందోళనకు గురవుతున్నారు. కాచారం గ్రామానికి చెందిన మంగదుడ్డు సత్తయ్య అనే రైతుకు చెందిన బోరువద్ద 40మీటర్లు, నోముల తిరుపతయ్య బోర్ వద్ద 40 మీటర్లు, శుక్రతండా గ్రామానికి చెందిన మూడవత్ మూన్య బోరు వద్ద 30మీటర్లు, మూడవత్ హరికృష్ణ బోరు వద్ద 20మీటర్ల వైర్ల చోరీ జరిగింది. రైతులు తమ పొలాల దగ్గర నీటిని తోడేందుకు మోటార్లకు బిగించిన కేబుల్‌ను అందిన కాడికి తీసుకొని వెళ్ళడంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో రైతులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికే రైతులు మరి అప్పులు చేసి పాడైన వైర్లను సిద్ధం చేసుకున్నారు. ఇలాగే దొంగతనాలు ముందు ముందు జరిగితే వరి నారుకు నీరు అందించేది ఎలాగో అని రైతులు జంకుతున్నారు.

### దొంగతనాలకు పాల్పడుతున్న వారిని పట్టుకొని న్యాయం చేయాలి

### : మంగదుడ్డు సత్తయ్య బాధితరైతు



స్టాటర్ల నుండి మోటార్ల వరకు కేబుల్ వైర్లను కత్తిరించి గుర్తు తెలియని దుండగులు దొంగతనాలకు పాల్పడుతన్నారు. దీంతో సకాలంలో వరి నారుకు నీరు అందక పంట పొలాలు ఎండు తున్నాయి. ఇప్పటికే బోర్ బావుల నుండి నీరు తోడేందుకు పాడైన వైర్లను తొలగించి అప్పులు చేసి కొత్త వైర్లను బిగించాం ఇంతలోనే చోరీకి గురవడంతో తీవ్ర ఆవేదన చెందుతన్నాం. దొంగత నాలకు పాల్పడుతున్న వారిని పట్టుకొని న్యాయం చేయాలని కోరుతున్నాం.

# ప్రైవేటు విద్యా సంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలిః కెవీపీఎస్

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 29:*
నేటి సమజాంలో విద్య వ్యాపారంగా మారిపోయిందని, కేజీల లెక్కన విద్యను అమ్ముకుంటున్నారని, ప్రైవేటు విద్యా సంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని కెవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అన్నారు. శనివారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నాణ్యమైన విద్య పేరిత ప్రైవేటు పాఠశాలలు విచ్చల విడిగా దందా ప్రారంభించారని, పేద, మధ్య తరగతి పిల్లల తల్లితండ్రులు వారి సంపాదన పాఠశాల ఫీజుకు సరిపోవడం లేదన్నారు. ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు పాఠశాలలకు వివిధ రకాల పేర్లు పెట్టి, రంగురంగుల కరపత్రాలు, హోర్టింగులు, బోర్డులు, ఫ్లెక్సీలతో విస్తృతంగా ప్రచారాలు నిర్వహిస్తూ పేద ప్రజలను అకట్టుకుంటున్నారని, విద్యతో పాటు పాఠశాలలో ఫీజులు, బట్టలు, బూట్లు, టై బెల్ట్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్‌ల పేరిట అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారం చేస్తున్నారన్నారు. వీటితో పాటు వ్యాన్ ఫీజు ఇతర రకాల ఫీజులతో ప్రారంభంలో మాయ మాటలు చెప్పి తర్వాత తల్లి తండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అనుమతులు లేని



పాఠశాలలపై, అధిక ఫీజులు వసూలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేంకగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనికోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు దైద శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు దొంతాల నాగార్జున, దొరేపల్లి మల్లయ్య, మేకల వెంకన్న, జీవన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ కిరాణా షాపులపై తూనికల కొలతల అధికారులు మెరుపు దాడులు





### ప్యాకింగ్ కవర్లపై సరైన సమాచారం లేకపోవడంతో ఐదు షాపులపై కేసులు నమోదు

### రూ.75 వేల జరిమానా

**చౌటుప్పల్, జూన్ 29 ప్రభాతవార్త** చౌటుప్పల్ పట్టణంలోని పలు కిరాణా సూపర్ మార్కెట్లపై జిల్లా తూనికలు, కొలతల అధికారి పి.రామకృష్ణ ఆద్వర్యంలో మెరుపు దాడులు నిర్వహించారు. పట్టణంలోని పలు కిరాణా షాపులపై దాడులు నిర్వహించిన సమయాల్లో ప్యాకింగ్ కవర్లపై ప్యాకింగ్ తయారీ చిరుమానా, ఎమ్మార్పీ ధర, తయారీ తేదీ, కస్టమర్ కేర్ నెంబర్ తదితర సమాచారం లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంకటేశ్వర కిరాణం, శ్రీ సాయిరాం కిరాణం, త్రినేత్ర, కాంశెట్టి చంద్రశేఖర్ కిరాణం, రాజా కిరాణంలపై కేసులు నమోదు చేసి రూ.75 వేల జరిమానా విధించినట్లు జిల్లా అధికారి రామకృష్ణ తెలిపారు. కిరాణా షాపుల్లో డిక్లరేషన్ లేని ప్యాకేజిలు అమ్మరాదని, అటువంటివి తనికీల్లో దొరికినట్లైతే వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామన్నారు. ప్యాకింగ్ చేసే వారు లైసెన్సులు తీసుకోవాలని హెచ్చరించారు. వెయింగ్ మిషన్లకు విధిగా సర్టిఫికేట్ తీసుకోవాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా 9010651783 నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

# మాజీ పీసీసీ అధ్యక్షులు శ్రీనివాస్‌కు ఘనంగా నివాళి

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 29:*



ఉమ్మడి అంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షులు ధర్మపురం శ్రీనివాస్‌కు నాగార్జున సాగర్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం అధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా శనివారం హాలియాలోని బస్టాండ్ వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద శ్రీనివాస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి సంఘం నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు అకుల శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షులు గోపిశెట్టి నర్సింహా, కొత్త వెంకటేష్, నల్లగొండ సుధాకర్, అవుల జెన్నయ్య, కేసానియాదయ్య, చాపల నరేందర్, కేసాని అంజ నేయులు, అకుల కొండలు, బండి ఈశ్వరయ్య, ద దంతాల యాదయ్య, కేసాని వెంకటయ్య, చాపల వెంకన్న, గోపిశెట్టి మధ/, ఎడ్ల అంజనేయులు, ఎడ్ల సోమయ్య, అవుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

– సీఐ జనార్ధన్‌గౌడ్



**నిడమనూరు, జూన్ 29, ప్రభాతవార్తః** వ్యాపార దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ జనార్ధన్‌గౌడ్ అన్నారు. శనివారం నిడమనూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కిరాణా దుకాణాలు, గోల్డ్ షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దోపిడీలు, దొంగతనాలను అరికట్టవచ్చున్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా యాక్సిడెంట్లు, దొంగతనాలకు పాల్పడిన వ్యక్తుల సమాచారాన్ని సేకరించవచ్చని పేర్కొన్నారు. షాపుల ఎదుట ఘర్షణలు పడిన వ్యక్తుల వివరాలను తెలుసుకోవచ్చున్నారు. ప్రతి ఒక్క వ్యాపారస్తులు సీసీ కెమెరాలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ గోపాల్‌రావు, కృష్ణమాచారి, వసంతరావు, పవన్, నేతల వెంకటేశ్వర్లు, వెంపటి అంజయ్య, శ్రీను, అనిల్ తదితరులు ఉన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ హైదరాబాద్ బోవెన్‌పల్లి డైమండ్ పాయింట్‌లో 360 గజాల ప్లాట్ అమ్మకానికి ఉంది 1,35,000/- per yd. Call 9888899333.

(Ro.No.12808)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




# అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పరిశీలన

*నడిగూడెం,జూన్29,ప్రభాతవార్త :*

మండలంలో 15 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు పూర్తి అయ్యినట్లు పంచాయతీరాజ్ ఏఈ రంగారావు, ఎంపీడీవో సయ్యద్ఇమామ్ అన్నారు. శనివారం మండలంలోని రామాపురం గ్రామంలో ఎక్లాస్కాన్‌పేట, నడిగూడెం, వేణుగోపాలపురం, శ్రీరంగాపురం, రత్నవరం, కేశవాపురం, నారాయణపురం, రామచంద్రాపురం, చాకిరాలలో అమ్మఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని వేగవంతం చేయాలని కోరారు. నత్తనడకన పనులు నడుస్తున్నా పాఠశాలల్లో కూడా యుద్ధప్రాతిపదికనపై పనులు పూర్తి గావించాలని అన్నారు. తరగతి గదుల్లో ఫ్యాన్‌లు, ట్యూబ్‌లైట్లు, మరుగుదొడ్లు, తలుపులు, మంచినీటి సౌకర్యం తదితర మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నారు. సదరు పనులను పరిశీలించిసూచనలు చేశారు. 15 పాఠశాలల్లో స్వయం సహాయకసంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పనులు పూర్తి అయ్యాయమని మిగిలిన



పాఠశాలల్లో పనులు జరుగుతున్నాయని అన్నారు. ఒక్కొక్క పాఠశాలలో విద్యుత్ సౌకర్యానికి రూ.25వేలు శానిటేషన్‌కు, 35వేలు, మంచినీటీ సౌకర్యానికి రూ.లక్ష మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనపై దృష్టిసారించాలి

*నడిగూడెం,జూన్29,ప్రభాతవార్త :*



లక్ష్య సాధనపై విద్యార్థులు దృష్టి సారించాలని ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎస్సై అజయ్‌కుమార్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సీ.హెచ్. ధనవిజయలక్ష్మి అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం ఐదవ తరగతి, ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ప్రెషర్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకూడదని అన్నారు. విద్యప్రాధాన్యతను గుర్తించి అందుకు అనుగుణంగా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత సంవత్సరం పదవ తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులు శ్రీలక్ష్మి, రేవతిలను ఈ సందర్భంగా సన్మానించారు. అదేవిధంగా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ ఏ.వెంకటేశ్వర్లు, రేణుక, ప్రధానో పాధ్యాయుడు శ్రీనివాస్, ఏఎస్సై జగన్నాథం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

-ఎంపీపీ చందూరు వెంకటేశ్వర్లు

*అనంతగిరి ప్రభాతవార్త:*

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ చందూరు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన చివరి సమా వేశం శనివారం ముగిసింది. ఈ సమావేశంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు వివిధ సమస్యలపై ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఏర్పడిన అనంతగిరి మండల అభివృద్ధిలో నా వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా చివరి సమావేశం కావడంతో ఆయన కొంతమేర భావోద్వేగానికి లోనయ్యారు. భవిష్యత్తులో కూడా కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సహకారంతో అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి మండలాన్ని మరింత అభివృద్ధి పదంలోకి తీసుకెళ్లాలని ఆయన ఈ



సందర్భంగా కోరారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను తప్పనిసరిగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తుమ్మల నాగేశ్వరరావు, జడ్పీటీసీ కొణతం ఉమ, ఎంపీటీసీలు, ఎంఈఓ సలీం షరీఫ్, వివిధ శాఖల అధికారలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తినేని కోటేశ్వరరావుకు డాక్టరేట్ ప్రధానం

*అనంతగిరి ప్రభాతవార్త:*

విశేష కృషికి గాను తమిళనాడులోని హోసూర్‌కు చెందిన ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ వేదిక్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు ముత్తినేని కోటేశ్వరరావు వారి సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. జూలై 29 శనివారం తమిళనాడులోని హోసూర్‌లో జరిగిన డాక్టరేట్‌ల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా ముత్తినేని కోటేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్ సర్టిఫికేట్, మెడల్, మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ ఫౌండర్ వి.బాబు విజయన్, ఐఎన్‌టియుసి తమిళనాడు వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.ఏ.మనోకరన్, రిటైర్డ్ అసిస్టెంట్ జడ్జి డాక్టర్ జె.హరిదాస్, డాక్టర్ ఎస్.జ్ఞాన శేఖర్, డాక్టర్ కుమార్, డాక్టర్ శివప్ప, కెపి నితీష్, శ్రవణ్, డాక్టర్ గుణవవంత మంజు, డాక్టర్ ఎస్.రవిచంద్రన్, డాక్టర్ చేరాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## కిష్టాపురానికి తారు రోడ్డు మంజూరు చేయాలి

*మునగాల ప్రభాతవార్త:*



కిష్టాపురానికి తారు రోడ్డు మంజూరు చేయాలని బీసీ విద్యార్థి సంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా శనివారం కిష్టాపురం రోడ్డును పరిశీలించి మాట్లాడుతూ.. రోడ్డు గుంతలుగా చాలా అధ్వానంగా ఉందని, ప్రయాణికులకు అసౌకర్యంగా ఉందని, వర్షాకాలంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే, మంత్రి స్పందించి కిష్టాపురానికి తారు రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దొంతగాని నాగేశ్వరరావు, సురగాని పరుశురాం, సట్టు కోటేశ్వరరావు, అమరబోయిన ఉపేందర్, రాజుల నవీన్, పోలంపల్లి మనీ, పోలంపల్లి పండు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుల హర్షం

*నడిగూడెం,జూన్29,ప్రభాతవార్త :*

మూడు దశాబ్ధాలుగా పలు కారణాలతో పెండింగ్‌లో ఉన్న వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం పట్ల పీఈటీఎస్‌టీఏ కోదాడ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పాతకొట్ల ప్రకాశం, నాగేశ్వరరావు హర్షం ప్రకటించారు. వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతులను కల్పించడం హర్షణీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిందని అన్నారు. పదోన్నతులతో తమకు ఎంతో ప్రయోజనం కలిగిందని అన్నారు.

## ఫీజ్ నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

*నడిగూడెం,జూన్29,ప్రభాతవార్త :*



ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎస్టీ,ఎస్సీ, బీసీ, మైనార్టీలకు ఫీజుల్లో రాయితీ కల్పించాలని పీడీఎస్‌యూ విజృంభన నాయకులు శనివారం జిల్లా విద్యాశాఖాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ .. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, షూలు అమ్ముతూ విద్యావ్యవస్థను వ్యాపారంగా మార్చారని దోపిడికి పాల్పడుతున్నారని అన్నారు. అర్హత లేని టీచర్లతో బోధన చేస్తున్నారని అన్నారు. గుర్తింపు లేకుండా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫిట్‌నెస్‌లేని బస్సులను నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్యను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలి

*నడిగూడెం,జూన్29,ప్రభాతవార్త :*

పెండింగ్ స్కాలర్ షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ సంక్షోభంగా ఉందన్నారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ వెనుకబడిన తరగతుల విద్యార్థులు ఉపకార వేతనాలపై ఆధారపడి చదువుకుంటున్నారు. గత ఆరేండ్లుగా విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. 2019 నుంచి నేటి వరకు కోట్ల రూపాయల ఫీజులు బకాయి పడ్డాయన్నారు. ప్రైవేటు యాజమాన్యాలు ఫీజులు అందడం లేదని, విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వకుండా నిలిపివేస్తున్నారు. పైచదువులకు వెళ్ళాలంటే ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల బకాయిలను విడుదల చేసి ఆదుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ కూడా తక్షణమే విడుదల చేయాలన్నారు.

# ఘనంగా బూర్గు మహేందర్ రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం

-ఆదర్శంగా సేవలు అందించారని

పలువురి కితాబు

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సత్కార సమావేశం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, నేతలు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ప్రధానోపాధ్యాయులు, జర్నలిస్టులు, యువకులు అధిక సంఖ్యలో హాజరై మహేందర్ రెడ్డి అరుణ దంపతులను సత్కరించారు. 34 సంవత్సరాల సేవలను కొనియాడుతూ ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమం సట్టు జయంత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నం మహేష్ స్వాగతం వచనం పలికారు. మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పిఆర్‌టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదరున్సలు రామ్మోహన్ సురేష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ తరపున పెసరు లింగారెడ్డి, శ్రీదర్ శర్మ, గౌరవ అతిథులు ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, చైర్మన్ రేణుక, ఎంఈఓ జంగిటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. మొదటగా




విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. రాజాపేట గ్రామ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మహేందర్ రెడ్డి అరుణ దంపతులకు అయోధ్య అక్షింతలు, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదం శేష వస్త్రాలను పూలమాలలతో వేద ఆశీర్వచనం చేశారు. మొదటగా శ్రీ సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు చేయగా, స్థానిక పాఠశాల ఉపాధ్యాయ బృందం అద్భుతమైన ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పలువురు శాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్చాలు, ప్రశంస పత్రాలు, ఫోటోలతో, చేనేత శాలువాలతో సత్కరించారు. విద్యార్థులు మరొకసారి ఆశీర్వాదం పొందారు. రాజాపేట మండలంలో త్రిమూర్తులుగా ప్రత్యేక గుర్తింపు పొందిన బల్ల దామోదర్ వంచ ఉపేందర్ రెడ్డి, బూరుగు మహేందర్‌రెడ్డిలను పాల్గొన్న పలువురు గుర్తుచేసి వారి సేవలను కొనియాడారు. వారి స్థానాలను భర్తీ చేయడం కష్టమేనన్నారు. ఉద్యోగ విరమణ పొందుతున్న బూరుగు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ అభివృద్ధి జీవితాన్ని గుర్తు చేస్తూ సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ తన వృత్తికి న్యాయం చేసినానని భావిస్తున్నట్లు తెలిపారు. వంద సమర్పణ భవిష్యత్తు విష్ణు తెలిపారు.

## ఉద్యోగ విరమణ చేసిన మంజులకు సన్మానం

..తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

**చింతపల్లి,29జూన్,ప్రభాతవార్త:** విధి నిర్వహణలో మెరుగైన సేవలు అందించే ఉపాధ్యాయులకు ప్రజలలో మంచి గుర్తింపు,గౌరవం ఉంటుందని టిపియుఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివకోటి కిరణ్ కుమార్ అన్నారు.చింతపల్లి మండలం మాల్ పట్టణం వెంకటేశ్వర నగర్(గొడుకొండ్ల ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కార్యాలయంలో టిపియుఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం బోయ మంజుల ఉద్యోగ విరమణ సభలో దంపతులను బోయ మంజుల వీరారెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో 10 సంవత్సరాలుగా సాంఘిక శాస్త్రం టీచర్‌గా విధులు నిర్వహిసూనత ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత ఆమెకే సొంతం అన్నారు.శేష జీవితం ఆయురారోగ్యాలతో సకల




సౌభాగ్యాలతో వారి కుటుంబ సభ్యులతో ఆనందంగా నూరేళ్ల గడపాలని కోరు కున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అడపాల వాణి,సీనియర్ ఉపాధ్యాయుడు కనుకుల బాల్‌రెడ్డి, ఇతర పాఠశాలల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## బీబీనగర్ ఎయిమ్స్‌లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి





: ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

ఎయిమ్స్ పురోగతిపై ఎంపీ సమీక్షా సమావేశం

క్రింది స్థాయి ఉద్యోగుల నియామకాల్లో డబ్బు వసూళ్లపై ఎంపీ మండిపాటు

**బీబీనగర్, జూన్ 29 ప్రభాతవార్త** బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిలో కార్మికులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగేలతో కలిసి ఆయన ఎయిమ్స్ అన్ని విభాగాలను ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా వైద్య బృందం అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్‌లో అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తేవాలని, కొత్త భవనాలను త్వరగా పూర్తి చేయాలని, దీంతో పాటు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో క్రింది స్థాయి ఉద్యోగ నియామకాల్లో డబ్బు వసూలు పైన డైరెక్టర్ పై ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలు మండిపడ్డారు. ఎయిమ్స్‌లో అందిస్తున్న వైద్య సేవలు భవనాల నిర్మాణాలపైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓపి సేవలందిస్తున్న బ్లాకుల్లో మరిన్ని కౌంటర్లను పెంచాలని ఎయిమ్స్ అధికారులను ఆదేశించారు. భువనగిరి ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటి సారిగా చామల ఎయిమ్స్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అంతకు ముందు ఎయిమ్స్‌లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ఒక దశలో ఎయిమ్స్ డైరెక్టర్‌పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎయిమ్స్‌లో ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ కింది స్థాయి ఉద్యోగాల్లో సైతం డబ్బు వసూళ్లకు పల్పాడుతున్నారని ఎంపీ, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువచ్చారు. ఇదిలా ఉండగా ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతు కె.జెడంగే, ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియాతో జరిపిన సమీక్షా సమావేశంలో నార్నె ఎస్టేట్ యజమాని గోకుల్ పాల్గొనడంపై కాంగ్రెస్ శ్రేణుల్లో గుసగుసలు వినిపించాయి. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోట్నోళ్ల శ్యామ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, వంజాల పెంటయ్యగౌడ్ తదితరులున్నారు.

నల్లగొండ వార్త

## బీర్లకు మంత్రి పదవి ఇవ్వాలని శ్రీశైలం మల్లన్నకు ప్రత్యేక పూజలు

రాజాపేట ప్రభాతవార్త:



ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలని రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం శ్రీశైలం మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దివ్యాంగులకు నిత్యవసర సరుకుల పంపిణీ

చౌటుప్పల్, జూన్ 29 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం లోని సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కర్నాటి స్వప్న-అనిల్ సహ కారంతో వారి కుమారుడు ఐషాన్ రాజా జన్మదినం సందర్భంగా మండలంలోని కండాల క్షీణిత, వెన్ను ముఖ, తీవ్ర వైకల్యం కలిగిన 40 మంది దివ్యాంగులకు డిప్యూటీ డిఎంహెచ్ఓ డా॥ఎల్.యశోద, ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో రూ.2 వేల విలువచేసే నిత్యవసర కిట్లను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కత్తుల బాలక్రిష్ణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, శాంత కుమారి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భ్రూణ హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు

- డిఎంహెచ్ఓ కోటాచలం

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 29 ప్రభాతవార్త** భ్రూణ హత్యలకు పాల్పడటం, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ప్రైవేట్ ఆస్పత్రులపై, డాక్టర్లపై, స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు



తీసుకుంటామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. మూడు రోజుల కిందట చివ్వెంల మండలం ఎంజి తండాకు చెందిన సుహాసినికి గర్భ విచ్ఛిత్తి జరిపిన పట్టణంలోని న్యూ కమల హాస్పటల్‌ను శనివారం ఆయన పరిశీలించి ఆకస్మిక తనిఖీ చేసి ఆస్పత్రిలోని రికార్డులు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న న్యూ కమల హాస్పటల్‌ను, కమల డెంటల్ హాస్పటళ్లను సీజ్ చేశామన్నారు. సృష్టికి మూలమైన ఆడ శిశువుల ను స్కానింగ్ చేసి కడుపులోనే చంపడం దారుణమైన చర్య అన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో కొంతమంది ఆర్ఎంపిలు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించేందుకు ప్రజలను ఎక్కువగా ప్రోత్స హిస్తున్నట్లు ఫిర్యాదులు తమకు అందుతున్నాయన్నారు. ఎవరైనా లింగనిర్ధారణ పరీక్షలను ప్రోత్స హించినా, నిర్వహించినా వారు ఎంత టి వారైనా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు లింగనిర్ధారణ, భ్రూణ హత్యలపై ప్రభుత్వం రూపొందించిన చట్టాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ నిరంజన్, అంజయ్య, కార్తీక్, ఇందిరాల రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమీక్ష సమావేశం

మర్రిగూడ,29జూన్,ప్రభాతవార్త: మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో శివన్నగూడెం,కిష్టరాయినిపల్లి సాగునీట ప్రాజెక్టులపై చండూరు ఆర్డీవో,దేవరకొండ ఆర్డీవోలతో మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రెండు ప్రాజెక్టుల కింద ముంపుకు గురవుతున్న గ్రామాల్లో ఆర్‌అండ్ ప్యాకేజి ,భూ పరిహారం విషయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.భూసేకరణ స్ట్రక్చర్ వాల్యూను రి సర్వే చేయాలని అదేశాలు జారీ చేశారు. శివన్నగూడెం ప్రాజెక్టు కింద ముంపుకు గురవుతున్న నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం, వెంకెపల్లి, వెంకేపల్లి తండాలతోపాటు కిష్టరాయినపల్లి ప్రాజెక్టు కింద ముంపుకు గురవతున్న లక్ష్మణపురం ,ఈదులగండి గ్రామాలోల హౌజ్ స్ట్రక్చర్ రీవ్యాల్యువేషన్‌లో ఆర్‌అండ్ బి అధికారులతో సమన్వయం చేసుకుంటూ రీవాల్యేయేషన్ చేయాలని సూచనలు ఇచ్చారు.ఈ ప్రాంతాలలో ముంపు ప్రాంతాలలో మిస్సయిన ఇండ్లు ,భూములు ఉంటే వాటిని కూడా నోటిపై చేసి,భూసేకరణ చేయకుండా మిగిలిపోయిన భూములను సర్వే చేయాలని అన్నారు.ఆ భూములు కలిగిన రైతులకు కూడా నష్ట పరిహారం అందేలా



చూడాలని ఆదేశించారు.ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన యువకుల వయసుకు సంబంధించి కటాఫ్ డేట్ పెంచాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో సుబ్రమణ్యం,దేవరకొండ ఆర్‌డిఓ శ్రీరాములు,మర్రిగూడ తహసీల్దార్ బి.శ్రీనివాసులు, ఇరిగేషన్ ఈఈ బి.రాములు,డిఈ ఖాసిం,సంబంధిత ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మునుగోడు వార్త

# ఉన్నత విద్యను అందించడానికి అలసత్వం





## విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ...

## ఆందోళనకు దిగిన విద్యార్థులు

నార్కట్‌పల్లి, జూన్ 29 ప్రభాతవార్త ఉన్నత విద్యను పొంది భవిష్యత్తులో సమాజానికి ఉత్తమ సేవలు అందించడానికి తీర్చిదిద్దాల్సిన విశ్వవిద్యాలయాలలో వసతులు కొరవడి, పాలనా వ్యవస్థను భ్రష్టు పట్టించి విద్యార్థులపై సవతి తల్లి ప్రేమను చూపిస్తున్న ప్రభుత్వం వెంటనే విశ్వవిద్యాలయాలకు విసిలను నియమించాలని కోరుతూ మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి మద్యానికి మంత్రి ఇఉంటాడు తప్ప విద్యకి మంత్రి ఉండడని, ప్రభుత్వం విద్యను చిన్న చూపు చూస్తుందని ఆరోపించారు.ఇటీవలి విశ్వవిద్యాలయానికి ఇంచార్జ్ విసిగా నవీన్ మిట్టల్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు ఆయన విశ్వవిద్యాలయం వంక చూసిన పాపాన కూడా పోలేదని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం నిన్నటికి నిన్న డిఎస్సీ షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో పిజి 2వ సంవత్సరం 4వ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించే సమయంలోనే డిఎస్సీ, గ్రూప్ 2, నెట్ వంటి పరీక్షలు కూడా ఉండడంతో సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలంటూ గతంలోనే అనేక మార్లు రిజిస్ట్రార్‌ను కలిసి విన్నవించినా సానుకూలంగా స్పందించకపోవడంతో ప్రధాన ద్వారం న్యాయం చేయాలంటూ ఆందోళన చేపట్టారు.నల్లగొండ మంత్రి, ఇంచార్జ్ విసి నవీన్ మిట్టల్ జోక్యం చేసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.రెగ్యులర్ విసి లేకపోవడంతో విద్యార్థులు సరైన వసతులు లేక అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేననివారు అన్నారు.తక్షణమే రెగ్యులర్ విసిని నియమించాలని, విద్యార్థుల సమస్యలను తీర్చకపోతే అన్ని యునివర్సిటీలు ఏకం చేస్తామని, ప్రాంతీయ ఉద్యమం జరిగిన చోటు ఇప్పుటు విద్యా రాజకీయ ఉద్యమాలు చేయాల్సిన దుస్థితి రాకుండా చూడాలని కోరారు.కార్యక్రమంలో యునివర్సిటి విద్యార్థి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ సంఘబంధం సమస్యలు వెంటనే తీర్చాలి

..కనకదుర్గ మహిళా సంఘం సభ్యులు

**మర్రిగూడ,29జూన్,ప్రభాతవార్త:** కొండూరు గ్రామ సంఘబంధం సమస్యలు వెంటనే తీర్చాలని గ్రామానికి చెందిన కనకదుర్గ మహిళా సంఘం సభ్యులు?ఎపిఎం ప్రభాకర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ సంఘబంధం ఓబిసిలు 2018లో ఎన్నికయ్యారని ,గత 4 సంవత్సరాలనుండి ఓబిసిలను మాచ్చాలని సిసి నరసింహకి పలు మార్లు తెలిపామన్నారు. ఐనా పట్టించుకోలేదని తెలిపారు.సంఘం లీడర్లమైన తామంతా కలిసి ఐకెపి ఎపిఎంకు తీర్మాన లెటర్ ఈ నెల 28న ఎపిఎంతె తమ గ్రామ సంఘబందం గురించి అడగడానికి ఐకెపి కార్యాలయానికి వెళితే అక్కడికి ఓబి వచ్చి వాగ్వాదానికి దిగారని అన్నారు.తాను ఓబిగా 2 సంవత్సరాలు కొనసాగడానికి పిడి అనుమతిచ్చారని ఓబి తెలిపారన్నారు. అంతేకాకుండా అసత్యపు ఆరోపణలతో లీడర్లను బెదిరిస్తున్నారని సంఘం సభ్యులు అన్నారు.సమస్య తీవ్రతరం కాకముందూ ఓబిలను వెంటనే మార్చాలని ఉన్నతాధికారులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు.

# ఫీజు బకాయిల విడుదలకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

దేవరకొండ, జూన్ 29, ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు శనివారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గత మూడేళ్ళుగా స్కాలర్‌షిప్, ఫీజురియింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో దాదాపు రూ.7కోట్లకు పైగా బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి నిధులు విడుదల చేయాలని కోరారు. బకాయిలు పెండింగ్‌లో ఉండడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తమ కోర్సు పూర్తి చేసిన కూడా కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత చదువులకు, ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న వారికి ఇబ్బందిగా మారిందని రాష్ట్ర సీఎం విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థులకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యేను వినతి పత్రం ద్వారా కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే త్వరలో సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, కార్యదర్శి ముదిగండ మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

# పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల నూతన కార్యవర్గాల ఎన్నిక

చిట్యాల రూరల్, జూన్ 29, ప్రభాతవార్త

చిట్యాల మండలంలోని ఏపూరు, ఆరేగూడెం, గుండ్రాంపల్లి, వెంబాయి గ్రామాల్లోని నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికల్లో ఛైర్మన్లను, డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపూరు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఛైర్మన్‌గా గుమ్మి వెంకగల్‌రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా భిక్షంరెడ్డితో పాటు మరో ఎనిమిది మంది డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. ఆరెగూడెం మహిళ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఛైర్మన్‌గా మురాల రాధిక శేఖర్, డైరెక్టర్లుగా ఆరూరి సునంద, ఆరూరి నాగమణి, సాపిడి రమణమ్మలు ఎన్నికయ్యారు. గుండ్రాంపల్లి గ్రామ మహిళ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఛైర్మన్‌గా బత్తుల శారద, వెంబాయి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఛైర్మన్ నక్కా శ్రీశైలం యాదవ్‌తో పాటు మరికొందరు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన పాత ఉత్పత్తిదారుల సంఘాల ఛైర్మన్లను, కార్యవర్గ సభ్యులను ఆయా గ్రామాల నాయకులు, పార్టీ శ్రేణులు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ ఛైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, ఎంపీటీసీ దుబ్బ పద్మకుమారస్వామి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్



కాటం వెంకటేశం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్, నాగంపల్లి కిషోర్‌కుమార్, నాయకులు గడకారి సైదులు, సురిగి లింగస్వామి, పిశాటి మాధవరెడ్డి, రావమల్ల జానయ్య, బంద అంజయ్య, లింగస్వామి, చెరుకు స్వామి, రంగారావు, రామచంద్రం, శ్రీనివాస్, బాలరాజుగౌడ్, రామలింగం, భాషయ్య, కిష్టయ్య, సత్తయ్య, మధుసూదన్, అంజిరెడ్డి, ప్రవీణ్, శ్రీకాంత్, రమేష్, నర్సింహా, వెంకటేష్, శేఖర్, అంజయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.

# రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**బీబీనగర్, జూన్ 29 ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పేద ప్రజలైన 60 ఏళ్ల పైబడిన వారికి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస ఉత్తన్న మొబైల్ మెడికేర్ యూనిట్‌లో భాగంగా శనివారం మండలంలోని రావిపహాడ్ గ్రామంలో నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డా॥చల్ల జయశ్రీ, డా॥భవానీల ఆధ్వర్యంలో వైద్యులు వైద్య సేవలు అందించారు. ఐదుగురికి ఈసిజి టెస్టులు, 33 మందికి షుగర్‌లతో పాటు మొత్తం 68 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ వైస్ ఛైర్మన్ దిడ్డి బాలాజీ, రాష్ట్ర కమిటీ సభ్యులు



మహేందర్‌రెడ్డి, డైరెక్టర్లు షేక్ హమీద్, పాశ రాంబాయి, డివిజన్ కమిటీ సభ్యులు కవిత, ఎస్‌పి.ఉపేందర్‌రావు, స్పందన, లావణ్య, వెంకమ్మ, సంతోష్, మాజీ ఎంపిపి లింగయ్య, గ్రామ కార్యదర్శి సంజీవ, ఎఎన్ఎం.ప్రశాంతి తదితరులున్నారు.

# సింగారం పాల ఛైర్మన్‌గా గుర్రాల రాజు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం సింగారం గ్రామ పాల సొసైటీ నూతన ఛైర్మన్‌గా గుర్రాల రాజును శనివారం ఎన్నుకున్నారు. న్యారబోయిన నరసింహులు, బోనాల కనకయ్య నూతన డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. సహకరించిన పాల సొసైటీ సభ్యులకు ధన్యవాదాలు ఆయన చెప్పారు.



# రైతుబంధు పథకంపై అభిప్రాయ సేకరణ



చిట్యాల రూరల్, జూన్ 29, (ప్రభాతవార్త) చిట్యాల మండలంలోని వెలిమినేడు, గుండ్రాంపల్లి గ్రామాల్లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఆధ్వర్యంలో ఆయా సంఘాల పరిధిలోని క్లస్టర్ల నుంచి రైతులను ఆహ్వా నించి రైతువేదికలో శనివారం ప్రత్యేక సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న రైతుబంధు పథకం స్థానంలో రైతుభరోసాను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతుబంధు నిబంధనలను మార్చి కొత్త మార్గదర్శకాలతో రైతుభరోసాను అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది ఈ నేపథ్యంలో వెలిమినేడులో పీఏసీఎస్ ఛైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి గుండ్రాంపల్లిలో పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ ఆవుల నాగరాజు యాదవ్ అధ్యక్షతన అభిప్రాయ సేకరణ సమావేశాలు నిర్వహించగా డీసీవో కిరణ్‌కుమార్ హాజరయ్యారు. అభిప్రాయ సేకరణలో రైతులు పాల్గొని వారివారి సలహాలను అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఆయా రైతుల యొక్క సూచనలు, అభిప్రాయ సేకరణను సొసైటీ సిబ్బంది మినిట్‌లో నమోదు చేశారు. పంటలు పండిస్తున్న భూములకు మాత్రమే ఈ పథకాన్ని అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డీసీవో కిరణ్కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు రైతుబంధు పథకం అమలుపై జిల్లాలోని 43 సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతుల అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. జూలై 4వ తేదీలోగా జిల్లాలోని అన్ని సహకార సంఘాల్లో అభిప్రాయ సేకరణ చేసి రాష్ట్ర ప్రభుత్వా నికి తుది నివేదికను అందజేస్తా మన్నారు. రైతుబంధు అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు రైతులు, ప్రజాప్రతినిధులు మాట్లా డుతూ రేషన్‌కార్డు లేకపోయినా, ఐటీ రిటర్న్ కలిగి ఉన్న పంటలు పండించే ప్రతి రైతుకు రైతుబంధు పథకాన్ని అందించాలని కోరారు. అలాగే కౌలు రైతులకు కూడా రైతుభరోసా పథకం వర్తింప జేయాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని మరి కొందరు రైతులు సూచిం చారు. రైతుబంధు పథకం పేరును రైతభరోసా పథకంగా మార్చాలని మరికొందరు రైతులు పేర్కొన్నారు. పంటల నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వ హించాలని పలువురు రైతులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవ సాయాధికారి పగిడిమర్రి గిరిబాబు, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజయ్‌కుమార్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కృష్ణ, ఏఈవో వీణకుమారి, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ ఆవుల నాగరాజు, మాజీ ఛైర్మన్‌లు నర్రా మోహన్‌రెడ్డి, పిశాటి భీష్మారెడ్డి, డైరెక్టర్లు కూరాకుల అంజయ్య, గడకారి చంద్రయ్య, సీఈవోలు రాజిరెడ్డి, రాజమల్లయ్య, నాయకులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.




## దళిత మైనర్‌ను చిత్రహింసలు పెట్టిన పెత్తందారులను శిక్షించాలి

నార్కట్‌పల్లి, జూన్ 29 (ప్రభాతవార్త)



రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం కేసారం గ్రామంలో దళిత మైనర్ బాలుడు బేగరి యాదగిరిని తాళ్లతో కట్టేసి కాళ్లతో తన్ని కులం పేరుతో దూషించి చిత్రహింసలకు గురిచేసిన పెత్తందారుడు రిటైర్డు ఉపాధ్యాయుడు మధుసుధన్ రెడ్డి అతని కుమారుడిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, పోలీసులు జాప్యం విడనాడాలని కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యుడు దండు రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం ఇంటి చెట్టుకు కాసిన జామకాయలను తెంపుకున్నాడనే నెపంతో దళిత మైనర్ బాలుడిని చిత్రహింసలకు గురిచేసి కులం పేరుతో దుషించిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మరియు అతని కుటుంబ సభ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ ఘటన జరిగి 5 రోజులు గడుస్తున్నా పోలీసులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో కెవిపిఎస్ తో పాటు సామాజిక సంఘాలు ఆందోళన పోరాటాలు చేస్తే ఏసిపి 48 గంటల్లో అరెస్టు చేస్తామని చెప్పి ఇప్పటివరకు అరెస్టు చేయలేదన్నారు పోలీసులు. అక్షణమే నిర్లక్ష్యాన్ని విడనాడి దారుణం చేసిన వారిని శిక్షించాలని కోరారు. పెత్తందారులకు శిక్షలు పడకపోతే మరిన్ని దారుణాలు జరిగే అవకాశం ఉందన్నారు. వరుస క్రమంలో రాష్ట్రంలో దాడులు దౌర్జన్యాలు జరుగు తున్నాయని దాడులను అరికట్టడంలో పోలీసులు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయగలిగితే దళితులకు ఎంతో కొంత న్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో కెవి పిఎస్ నాయకులు రవీందర్, శ్రీను, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగానికి పదవి విరమణ.. సేవా కార్యక్రమాలకు కాదు


### మండల విద్యాశాఖ అధికారి కూకుట్ల నర్సింహా



**చిట్యాల రూరల్, జూన్ 29, ప్రభాతవార్త** ప్రతి ప్రభుత్వ ద్యోగికి నిర్ణీత కాలంలో పదవి విరమణ అనేది తప్పనిసరి అని ఉద్యోగులైనా, ఉపాధ్యాయులైనా వారు నిర్వర్తించే ఉద్యోగానికి కేవలం పవి విరమణ అని సేవాకార్యక్రమాలకు కాదని చిట్యాల మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బుద్ధ కృష్ణమూర్తి పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి సన్మానపత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తాను విధుల్లో చేరే సమయం పదవి విరమణ తేదీని నిర్ణయించబడుతుందని తాను నిర్వర్తించే విధి నిర్వహణ, అంకితభావం, జీవితాంతం తీపి జ్ఞాపకాలుగా మిగిలిపోయాయన్నారు. పదవి విరమణ అనంతరం సామిజిక సేవల్లో భాగస్వాములు కావాలన్నారు. టీపీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకంటే ఎక్కువగా పాఠశాలలో ఉపాధ్యాయుడితో ఉంటారని అదేవిధ:గా ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో ఉంటారని విద్యార్థులను తన పిల్లలుగా భావించి పాఠశాలలో విద్యాబోధనలతో పాటు ఒక్కోసారి మంచి చెడులను కూడా చూసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాఉడు బోధనం వెంకటరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాఉడు లెంకల మాధవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్‌రెడ్డి, కోశాధికారి అద్దంకి సునీల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాదం భిక్షపతి, మండల అధ్యక్ష, కార్యదర్శులు రేబల్లె శరత్, బంద విజయ్, పీఆర్టీయూటీఎస్ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయులు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దూదిగామ స్వామి, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బొప్పని యాదయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు తేరటుపల్లి హనుమంతు, ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు పందిరి గీత, విశ్రాంత ఎంఈవో వీరమళ్ల లింగయ్య, వల్లాల రాంమూర్తి, పంతంగి కరుణాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోళ్ల వెంకట్‌రెడ్డికి ఘన సన్మానం

కేతేపల్లి, జూన్ 29, (ప్రభాతవార్త):



డిసియంఎస్ ఛైర్మన్‌గా ఎన్నికైన బోళ్ళ వెంకట్‌రెడ్డిని కేతేపల్లిలో ఘనంగా సన్మానించారు. కేతేపల్లి పిఏసిఎస్ ఛైర్మన్‌గా ఆయన ఎన్నికైన సందర్భంగా కేతేపల్లి పిఏసిఎస్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శాలువాలు, పూలదండలు, బొకేలతో ఘనంగా సన్మానించారు.

## కుమ్మర్ల సమస్యలను పరిష్కరించండి

నార్కట్‌పల్లి, జూన్ 29 (ప్రభాతవార్త)



కుమ్మర్ల సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి కృషి చేయాలని నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశంను తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నార్కట్‌పల్లి మండల శాఖ రాష్ట్ర కార్యదర్శి రాధారపు భిక్షపతి కోరారు. శనివారం ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని కుమ్మర్ల సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మండల కేంద్రంలో కుమ్మర్లకు కమ్యూనిటీ హాల్ మంజూరు చేసి తదుపరి రద్దు చేశారని, తమ సంఘానికి తిరిగి కమ్యూనిటీ హాల్‌ను మంజూరు చేయాలని కోరారు. అనంతరం మట్టితో తయారు చేసిన టీ కప్పులను ఆయనకు అందజేసి సన్మానం చేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు నిమ్మన గోటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి మానసపల్లి సైదులు, సభ్యులు బండారు సత్యనారాయణ, నిమ్మనగోటి శివశంకర్, ఒరుగంటి సైదులు, ఒరుగంటి సత్తయ్య, బొడ్డుపల్లి వినోద్, రాధారపు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రాంపల్లి పాలకేంద్రం డైరెక్టర్లుగా బీఆర్ఎస్ మద్దతుదారులు ఎన్నిక

**చిట్యాల రూరల్, జూన్ 29, ప్రభాతవార్త** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార యూనియన్ మదర్ డెయిరీలో ఖాళీ అయిన రెండు డైరెక్టర్ స్థానాలకు నూతనంగా ఇద్దరు ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు దారులు కంకల పద్మ, గోపగోని హేమలత ఇద్దరు మాత్రమే నామి నేషన్లు వేయగా ఆయా డైరెక్టర్ స్థానాలకు వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పాడి రైతులకు ప్రతి ఒక్కరికి అందేవిధంగా కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహ కరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పలువురు పార్టీ నాయ కులు వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల నర్సింహాగౌడ్, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ రాచకొండ కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ కొయ్య గూర నర్సింహా, మాజీ అధ్యక్షురాలు మాయిని కవిత ఈశ్వరయ్య, డైరెక్టర్లు రత్నం ఆండాలు, పోల్‌రెడ్డి, శైలజ, అచ్చిన అంజమ్మ, రైబస మాజీ అధ్య క్షుడు భీమిడి చిన్న వెంకట్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సు వరప్రసాద్, నాయకులు రత్నం నర్సింహా, గోపగోని నర్సింహా, బుస్సు భిక్షపతి, కంకల వీరస్వామి, వెంకటేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మత్స్య పారిశ్రామిక మహిళా భవనం కోసం ఎమ్మెల్యేకు వినతి

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 29 (ప్రభాతవార్త)



సంస్థాన్‌నారాయణపురం మత్స్య పారిశ్రామిక మహిళా సంఘంకు భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో శనివారం సంఘం ప్రతినిధులు కలిసి విన్నవించారు. గంగాభవానీ దేవాలయం వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, సమాఖ్య ప్రతినిధులు తదితరులున్నారు.

# చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.. వినతిపత్రం అందజేసి చేనేత కార్మికులు



**చండూరు, 29జూన్, ప్రభాతవార్త:**
చేనేత కార్మికుల సమస్యలను అన్ని విధాల పరిష్కారం అయ్యేలా చొరవ చూపిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు నేతృత్వంలో చండూరు చేనేత కార్మిక సంఘం , చేనేత పరిరక్షణ సమితి(సిపిఎస్) ఆధ్వర్యంలో పలువురు చండూరు పట్టణ చేనేత కార్మికులు శనివారం మునుగోడులోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన కార్మికులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రిఫ్ట్ ఫండ్‌కు సంబందించి పెండింగ్ చెక్కులు వెంటనే అయ్యేలా ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రితో మాట్లాడి ఏర్పాటు చేస్తానన్నారు. చేనేత మిత్ర ద్వారా నెలకు 3వేలు వచ్చేలా చూస్తానని అన్నారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలను ఒక్కొక్కటిగా ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారంతోనే తన రాజకీయ జీవితం ప్రారంభం అయ్యిందని గుర్తు చేశారు. వైఎస్సార్ హయాంలో312 కోట్ల చేనేత రుణాలను మాఫీ చేయించిన విషయం అందరికి తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు తిరందాసు శ్రీనివాసులు, చేనేత పరిరక్షణ సమితి(సిపిఎస్) అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, కర్నాటి శ్రీనివాసులు, రాపోలు వెంకటేశం, రావిరాల శ్రీను, ఏలె శ్రీను, చెరుపల్లి కృష్ణ, ఏలె సుధాకర్, పున్న భిక్షమయ్య, ఏలె సత్తయ్య, రాపోలు లక్ష్మయ్య, పున్న భిక్షమయ్య, ఏలె సత్తయ్య, రాపోలు లక్ష్మయ్య, ఏలె చంద్రశేఖర్, తిరందాసు దామోదర్, తిరందాసు ఆంజనేయులు, చిట్టిపోలు అంజయ్య, జూలూరు వెంకటేశం, రావిరాల రాజు, తిరందాసు నందు, గంజి భిక్షం, చెరుపల్లి రాము, తిరందాసు బాస్కర్, గానుగు వెంకటేశం, సంగెపు మల్లేశం, చెరుపల్లి శ్రీను, జూలూరు మల్లేష్, కర్నాటి శ్రీను, చెరుపల్లి రాఘవేంద్ర, కర్నాటి వెంకటేశం, చెరుపల్లి రాజు, జెల్ల నాగరాజు, గుర్రం శేఖర్, చెరుపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులు ఆధైర్య పడవద్దు అండగా ఉంటా

## ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ, జూన్ 29, ప్రభాతవార్త:**
డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా రిజర్వాయర్ ముప్పునకు గురైన బాధిత భూ నిర్వాసితులు అధైర్య పడొద్దని, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పునరావాసం కల్పించి అండగా ఉంటామని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హామీ ఇచ్చారు. శనివారం చింతపల్లి మండలం కిష్టరాయినిపల్లి భూ నిర్వాసితులు దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే భూ నిర్వాసితులతో మాట్లాడి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోల్పోతున్న ప్రతి ఒక్కరికి పరిహారం అందజేయడంతో పాటు పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. అతి త్వరలోనే ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఇప్పటికే మీకు అన్యాయం జరిగిందని, మీ సమస్యలు పరిష్కరించే విధంగా మీకు న్యాయం చేయడం కోసం కృషి చేస్తానని భరోసా కల్పించారు. రిజర్వాయర్‌లో భూమలు కోల్పోయిన నిర్వాసితులకు ఇప్పటి వరకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకెజీ, పునరావాసం కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వెంటనే భూ నిర్వాసితులతో కలిసి స్థానిక ఆర్డీవో కార్యాలయానికి వెళ్ళి ఆర్డీవో శ్రీరాములుతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు యూనుస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొర్ర రామ్‌సింగ్, ముక్కమల్ల వెంకటయ్యగౌడ్, కిష్టరాయిపల్లి భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

# పంటల విషయంలో రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 29 ప్రభాతవార్త**
రైతులు పంటలు, సేద్యం చేసే విషయంలో వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటించాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం హు జూర్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జనరల్ బాడీ సమావేశంతోపాటు రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వర్షాభావ పరిస్థితులను బట్టి వరి సేద్యం చేయడం లేకుంటే ఆరుతడి పంటలు వేసుకొని లబ్దిపొందేలా రైతులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలను తెలుసుకోగా ఎక్కువ మంది రైతులు 10 ఎకరాలలోపు రైతులకు మాత్రమే రైతుభరోసా ఇవ్వాలని, కౌలు రైతులకు సైతం రైతు భరోసా వరి _ంపజేయాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్య క్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి, మండల వ్యవసాయా ధికారి స్వర్ణ, అసిస్టెంట్ రిజిస్టర్ అంజయ్య, ఆడిటర్ అంబేద్కర్, పిఏసిఎస్ చైర్మన్ ఎరగాని శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్లు దేవరం మల్లీశ్వరి, ఇందిరాల లక్ష్మి, దుగ్గి బ్రహ్మం, రాయల వెంకటేశ్వర్లు, భూక్య లచ్చీరాంనాయక్, రైతులు తాటి శేఖర్‌రెడ్డి, అరవిందరెడ్డి, గుర్రం వెంకారెడ్డి, రేపాకుల వెంకన్న, చికాకుల శంకరాచారి, జడ గోపి, రైతులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

## అదనపు కలెక్టర్ బిఎస్.లత



**ప్రభాతవార్త, సూర్యాపేట:**
మహిళ శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ నేతృత్వంలో 2 నెలల పాటు ఏర్పాటు చేసిన బ్యూటిషియన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బీఎస్.లత సర్టిఫికెట్స్‌లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా చైతన్యవంతులై అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ రూప, మహిళా సాధికారత కేంద్రం డ్రిస్టిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య, జెండర్ స్పెషలిస్ట్ రేవతి, వినోద్, ఫైనాన్సియల్ లీటరసి తేజస్విని, క్రాంతి, భవ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సుడిగుండంలో ఆదర్శ పాఠశాలలు

## వసతి గృహాల నిర్వహణ బాధ్యతలు కస్తూరిబా పాఠశాలకు

## దశాబ్ద కాలంగా బదిలీలను నోచుకోని ఉపాధ్యాయులు



**గుండాల ప్రభాతవార్త:**
ఉమ్మడి జిల్లాలోని ఆదర్శ పాఠశాలలు సమస్యల్లో చిక్కుకున్నాయి. వసతి గృహాల నిర్వహణ బాధ్యతల్ని పాఠశాలల ప్రిన్సిపాల్స్‌కు అప్పగించకుండా ఎక్కడో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాల ప్రత్యేకాధికారులకు అప్పగించారు. వారు ఇటు కేజీబీవీ, అటు ఆదర్శ హాస్టళ్లను పర్యవేక్షించలేక సతమతమవుతున్నారు. సమస్యలు పరిష్కారం కాక విద్యార్థినులు ఇక్కట్ల పాలవుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2013లో ఆదర్శ పాఠశాలల్ని ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 7 మోడల్ స్కూల్స్ కొనసాగుతున్నాయి. అలాగే 11 కస్తూరిబా పాఠశాలలో జిల్లాలో నడుస్తున్నాయి. వీటి పరిసరాల్లో వసతి గృహాల్ని నిర్మించారు. తొమ్మిదేళ్లపాటు నిర్వహణ బాధ్యతల్ని పాఠశాలలు ప్రిన్సిపాల్స్ కే అప్పగించారు. తాము వసతి గృహాల నిర్వాహకులు కాదంటూ కొంతమంది ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్స్‌లో న్యాయ పోరాటానికి వెళ్లడంతో దక్షిణమే సదరు బాధ్యతలను తప్పించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. వీరి స్థానంలో కొత్త వారిని నియమించాల్సింది పోయి ప్రభుత్వం కస్తూర్బా గాంధీ విద్యాలయాల ప్రత్యేకాధికారులకు బాధ్యతల్ని అప్పగించింది. ఆదర్శ పాఠశాలల వసతి గృహాలకు కేజీబీవీలకు మధ్య దూరం మూడు నుంచి అయిదు కిలోమీటర్ల మేరకు ఉన్నాయి. ఇంకొన్ని చోట్ల వసతి గృహం ఒక ఊరిలో ఉంటే కేజీబీవీ మరో గ్రామంలో ఉంది. ఏకకాలంలో వీటిని నిర్వహించడం కష్టంగానే మారింది. వేసవి సెలవుల్లో నిర్వహణ లేకపోవడంతో వసతి గృహ పరిసరాలు పిచ్చ మొక్కలతో నిండిపోయాయి. వీటిని తొలగించేందుకు సైతం ప్రభుత్వం నుంచి నయా పైసా కేటాయించలేదు. ఇది ఇలా ఉండగా ఈ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదకొండేళ్లయినా ఇంకా బదిలీ నోచుకోలేకపోతున్నారు. రెండేళ్లనుంచి అదిగో ఇదిగో అని ప్రభుత్వం ఊరిస్తూ వస్తోంది. దీర్ఘకాలంగా ఒకేచోట ఉండటంతో ఉపాధ్యాయుల్లో నిస్తేజం నెలకొంది. ఇకనైనా బదిలీలు చేపడితే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాగా మోడల్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు నిండిపోవడం కాకుండా దానికి చుట్టూ ప్రహరి గోడ లేకపోవడంతో మూగజీవాలు సంచరిస్తున్నాయి. స్కూల్ ఆవరణలో చౌడు నేల కావడంతో పాఠశాల తరగతి గదుల నుంచి విద్యార్థులు అడుగు తీసి అడుగు వేయలేనంత పరిస్థితి నెలకొన్న ఈ పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసే నాథుడే కరువయ్యారు.






# మహిళల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ, జూన్ 29, ప్రభాతవార్త:**
మహిళలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శనివారం పట్టణంలో ఎమ్మెల్యే నివాసంలో సెర్ప్ ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పలు అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఐదేళ్ళలో మహిళలను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఇందిరా క్రాంతి పథకం ద్వారా మహిళా సభ్యులకు వడ్డీలేని రుణాలు, చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం లభిస్తుందని రాష్ట్రంలో ప్రతి మహిళను మహాలక్ష్మిగా భావించి గౌరవిస్తామని అన్నారు. మహిళ సంఘంలో సభ్యత్వం పొంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సభ్యురాలికి ప్రమాద భీమా పథకం ద్వారా రూ. 10లక్షలు అందిస్తామన్నారు. అలాగే ప్రతి గ్రామంలో మహిళా సంఘాల తీర్మానం ద్వారా మీ సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయకుండా నిర్వీర్యం చేసిందని ఆయన విమర్శించారు. అనంతరం సెర్ప్ ఉద్యోగులు శాలువాతో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఏపిఎంలు యాదయ్య, జయ ప్రసాద్, పురుషోత్తం, శ్రీనివాస్, నాగలీల, విజయలక్ష్మి, సీసీలు, శ్రీనిధి, మేనేజర్‌లు పాల్గొన్నారు.



## ఆశ్రమ నిర్వాహకులు
# నిబంధనలు పాటించాల్సిందే
### –సీనియర్ సివిల్ జడ్జి మాధవి లత

భువనగిరి ప్రభాతవార్త:

ఆశ్రమ నిర్వాహకులు నియమ నిబంధనలను పాటించాల్సిందేనని సీనియర్ సివిల్ జడ్జి మాధవి లత అన్నారు. శనివారం ఆమె జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, భువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు సూచనల మేరకు భువనగిరిలోని గ్రేస్ చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించారు. హోమ్‌లోని వసతులలేమి, అనుమతులు వాటిని పరీక్షించి వసతల ఏర్పాటు నిబంధనలకు అనుసరించి ఏర్పాటు చేయాలని, సంబంధిత శాఖ ద్వారా తప్పనిసరి అనుమతులు తీసుకోవాలని, తెలిపి తగు సూచనలు చేసి నివేదిక సమర్పించాలని హోమ్ నిర్వాహకులకు తెలిపారు. రాయగిరిలోని సహృదయ వయో వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించి, నిర్వాహకులు తప్పని సరిగా నిబంధనలను అనుసరించాలని, నిర్ణయించిన అనుమతులు తీసుకోవాలని, దీనిపై తగిన సూచనలు ఆశ్రమ నిర్వాహకులకు ఇస్తామని, నివేదిక కూడా సమర్పించవలసి ఉంటుందన్నారు. న్యాయ సేవ అధికార సంస్థ చట్టం, న్యాయ సేవలకై రూపొందించిన పథకాల అమలులో భాగంగా అన్ని బాలల సంరక్షణ హోమ్స్, వయో వృద్ధుల ఆశ్రమాలు పరిశీలించబడుతామని న్యాయమూర్తి తెలిపారు.






## గ్రామ శాఖ అధ్యక్షుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్



తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దోమ్మాట బాబు తల్లి మరణించడంతో ఆయన కుటుంబాన్ని శనివారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు దొమ్మాట లింగయ్య, దొమ్మాట బాబుకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరిశెట్టి నరసింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, తుర్కపల్లి మాజీ సర్పంచ్ సోమోల వెంకటేశం, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, పశుల సత్యనారాయణ, గ్రామస్తులు పలుగుల వెంకటేశ్వర్లు, పోవుల నర్సింలు, పలుగుల జనార్ధన్, పలుగుల బిక్షపతి, పోగుల శ్రీనివాస్, ఆకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలి
### ఉద్యోగులు సమయాపలన తప్పక పాటించాలి
### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



ప్రభాతవార్త, సూర్యాపేట:

జిల్లాలో పని చేయుచున్న ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల జవాబుదారీతనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని శాఖల కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు, సిబ్బంది తప్పక సమయాపాలన పాటించాలని సూచించారు. కార్యాలయాల్లో రికార్డ్ గదులతో పాటు హాజరు రిజిస్టర్స్‌లను పరిశీలించారు. సమయానికి రాని సిబ్బందిపై వాకప్ చేశారు. రికార్డ్స్ గదుల్లో సరైన రీతిలో రికార్డులను ఉంచాలని, అలాగే అన్ని కార్యాలయాలను ఎప్పడికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. తనిఖీల్లో భాగంగా రెవెన్యూ, ఎలక్షన్ సెల్, రెవెన్యూ రికార్డ్ రూమ్, డీపీఆర్ఓ, డీటీఓ, డీఎంహెచ్ఓ, డీపీఓ, డీఆర్‌డీఏ, డీఎం పౌర సరఫరాలు, డీఎఫ్ఓ, ఉద్యాన తదితర శాఖలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి




ప్రభాతవార్త, సూర్యాపేట:

హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి శనివారం సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ వివిధ జిల్లాల కలెక్టర్లతో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను ఎన్ని పరిష్కరించాలని కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ధరణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ధరణిలో ఉన్న పెండింగ్ దరఖాస్తులు అన్ని పది రోజులలో పూర్తి చేయడం జరుగుతుందని కమిషన్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరణి సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ సమస్యలను
# సత్వరమే పరిష్కరిస్తాం
### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూన్ 29:

శనివారం నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో ధరణి సమస్యలు, పరిష్కారాలపై రెవెన్యూ శాఖ ప్రిన్సిపాల్, సెక్రెటరీ సీసీఎల్ఏ ఇంచార్జ్ నవీన్ మిట్టల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో పెండింగ్‌లో ఉన్న ధరణి అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పగా ప్రిన్సిపాల్ సెక్రటరీ తెలుపగా, నల్గొండ జిల్లాలో మండలాల వారీగా, గ్రామాల వారీగా ధరణి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని, త్వరలోనే జిల్లాలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. అనంతరం నల్గొండ జిల్లాలో ఉన్న ఆర్డీవోలు, ఎమ్మార్వోలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వచ్చే వారాన్ని ధరణి వారంగా భావించి ధరణి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, అడ్మినిస్ట్రేషన్ అధికారి మోతిలాల్, కలెక్టరేట్‌లోని రెవెన్యూ విభాగానికి చెందిన వివిధ శాఖల సూపరిండెంట్లు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలపై చీటింగ్ కేసులు నమోదు
### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్
### జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్‌లో పట్టుబడిన 1769 వాహనాలు

ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూన్ 29:

నేర నియంత్రనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారం రోజులలో నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే 1769 వాహనాలను పట్టుబడి చేయబడినాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో నేరాలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడే నేరస్తులు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను ఉపయోగిస్తున్నారని, నేరాల నియంత్రణ, చేధన కొరకు ఈ విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటి నుండి జిల్లాలో నెంబర్ ప్లేట్లు లేకుండా గానీ, నెంబర్ ప్లేట్లు టాంపర్ చేసి గానీ ఎవరైనా పట్టుబడితే వారిపై చీటింగ్ కేసులను నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో నేరాల నియంత్రణకు పోలీసు వారు చేపడుతున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేసారు. అనంతరం వారికి అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్‌బీ డీఎస్పీ రమేష్, ఏఓ శ్రీనివాస్, సూపర్డెంట్ షబ్బీర్, ఆర్ఐలు సూరప్ప నాయుడు, సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.







## కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభాతవార్త, సూర్యాపేట:

కుట్టు శిక్షణతో మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చుని లయన్స్ క్లబ్ రీజినల్ చైర్ పర్సన్ గండూరి కృపాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి అధ్యక్షురాలు బీరవోలు హైమావతి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో శనివారం స్థానిక విద్యానగర్‌లో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్ట శిక్షణ సర్టిఫికెట్లు అందజేసి మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి చార్టర్ ప్రెసిడెంట్ ఇరిగి కోటేశ్వరి ఆధ్వర్యంలో ఈ కుట్టు శిక్షణ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి సెక్రటరీ వెన్న కవిత, ట్రెజరర్ డాక్టర్ విజయలక్ష్మి, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట సెక్రటరీ వెంపటి శబరి నాద్, మందడి రామాదేవి, కేతిరెడ్డి పద్మ, కొప్పు సందీప్, ముదులగర్ కళ్యాణ్, ఎండి.ఇస్మాయిల్, అనిల్, శిక్షకురాలు రేణుక పాల్గొన్నారు.



# పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

*మిర్యాలగూడ, జూన్ 29 (ప్రభాతవార్త*

గత ప్రభుత్వం బిసి విద్యార్థుల ఫీజురీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శనివారం స్థానిక అయనమాట్లాడుతూ విద్యార్థులు పూర్తిఫీజు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకెళ్లాలని విద్యార్థులపై యాజమాన్యాలు వత్తిడికి గురి చేస్తున్నారన్నారు. గతంలో పేద విద్యార్థులు విద్యనభ్యసించే విధంగా ప్రతి ఏడాది ప్రభుత్వమే స్కాలర్‌షిప్‌లు విడుదల చేసేందన్నారు. బిసి పట్టణ యువజన సంఘం అధ్యక్షులు చిలకల మురళీయాదవ్ మాట్లాడుతూ బిసి విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని, గతంలో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను స్కాలర్‌షిప్, ఫీజురియ ంబర్స్‌మెంట్‌పై అడ్మిషన్లు చేర్చుకున్నారన్నారు. ప్రభుత్వంఅలోచన చేసి బిసి విద్యార్థులు విద్యకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహా, మహేశ్వరవు నరేష్, గంగాధర్, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నిండం సరైందికాదు

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

*మిర్యాలగూడ, జూన్ 29 (ప్రభాతవార్త*

వేలాది కుటుంబాలకు జీవనాధారంగా మారిన సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ప్రయత్నిస్తుందని, అలా చేస్తే వేలాది కార్మిక కుటుంబాలు వీధినపడుతాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిడిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ సింగరేణి ప్రైవేటీకరణ అలోచనలను విరమించుకోవాలని, రాష్ట్రంలో ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నారని, ప్రజల అభిప్రాయాలను సేకరించకుండా ఏకపక్షంగా సింగరేణికర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నించడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల అభిప్రాయాలను సేకరించాలని, అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నారి అయిలయ్య, సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, నాయకులు రాంమూర్తి, బిక్షం, శ్రీనివాస్ తదిరతులు పాల్గొన్నారు.



# అంకితభావంతో పనిచేస్తే ప్రత్యేక గుర్తింపు

*మిర్యాలగూడ, జూన్ 29 (ప్రభాతవార్త*

ప్రతి ఉద్యోగి పదవీ విరమణ తపదని, తమ ఉద్యోగ కాలంలో ప్రజల సంక్షేమం, అభివృద్ది కొరకు పనిచేస్తే ప్రత్యేక గుర్తింపువస్తుందని ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల పంచాయతీ అధికారి టి.వీరారెడ్డి ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి తిప్పనవిజయసింహారెడ్డితో కలిసి అమె మాట్లాడుతూ పంచాయతీరాజ్‌శాఖలో సుదీర్ఘకాలంగా వివిధ హోదాల్లో పనిచేసిన వీరారెడ్డి సేవలు అభినందనీయన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందుతున్న సన్మానగ్రహిత వీరారెడ్డి మాట్లాడుతూ విధుల నిర్వహణలో తనకు సహకరించిన అధికారులు, అనధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి మాట్లాడుతూనిబద్ధత గల అధికారిగా ప్రజామన్ననలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వీరారెడ్డి స్పూర్తితో ఉద్యోగులు పనిచేయాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ ఉద్యోగులు, సిబ్బందిఅధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ రాఘువ, ఎంపిడిఓ శేషగిరిశర్మ, కార్యాలయ సూపరిండెంట్ పి.కరుణాకర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, సిబ్బంది ఫెరోజ్, పోషయ్య, పంచాయతీ కార్యదర్శులు చందర్‌నాయక్, కోడిరెక్క శైలజ, పుల్లారెడ్డి, శ్రీను, పాక రాజశేఖర్‌యాదవ్, రవీందర్‌రెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

*మేళ్లచెరువు జూన్ 29 (ప్రభాతవార్త*

మండల కేంద్రమైన మేళ్లచెరువులో శనివారం అంగన్వాడీ కేంద్రాల్లో జరిగిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడు తూ రెండు సంవత్సరాలు నిండిన బాల బాలికలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. చిన్నారులకు మొదటి అక్షరం నేర్పించేది అంగన్వా డీ కేంద్రాలేనని అన్నారు. 2 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాల వయసు వరకు చిన్నారులకు ఉచిత విద్య, పలు రకాల పౌష్టికాహారములు, ఉచిత వైద్యం అం గన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు లభిస్తుందని అంగన్వాడీ కేంద్రాల్లో సేవలను, సౌకర్యాలను గ్రామస్తులంతా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో స్థా నిక ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, చిన్నారులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నెంబర్‌ప్లేట్ లేని ద్విచక్రవాహనాలు సీజ్

## -మిర్యాలగూడ టూటౌన్ సిఐ నాగార్జున

*మిర్యాలగూడ, జూన్ 29 (ప్రభాతవార్త*



నెంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని మిర్యాలగూడ టూటౌన్ సిఐ నాగార్జున హెచ్చరించారు. శనివారం మిర్యాలగూడ టూటౌన్ పరిధిలో చేపట్టిన వాహన తనిఖీల్లో నెంబర్‌ప్లేట్లు లేకుండా నడుపుతున్న 15 ద్విచక్రవాహనాలను పట్టుకొని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. జూలై 1 నుండి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్‌చేయడంతో పాటు యాజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులంతా తప్పని సరిగా నెంబర్‌ప్లేట్లతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను వెంట కలిగి ఉండాలని అదేశించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు కృష్ణయ్య, రాంబాబు, సిబ్బంది యాదగిరిరెడ్డి, నాగిరెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

# ఇకనుండి పల్లెల్లో ప్రజావాణి

## ఎంపివో రాజేందర్

*త్రిపురారం, 29జూన్, (ప్రభాతవార్త:*



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఇకనుండి ప్రతి గురువారం గ్రామ పంచాయతీలలో నిర్వహిం చనున్నట్లు స్థానిక గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి, ఇన్చార్జి ఎంపివో కోడిరెక్క రాజేందర్ అన్నారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణికార్యక్రమానికి ముందు గ్రామ స్థాయిలో ప్రజా పాలనలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని శాఖల అధికారుల, సిబ్బంది సమన్వ సహకారంతో గ్రామ పంచాయతీలలో నెలకొన్న సమస్యలపై గ్రామస్తులు ఉదయం 9 నుండి 12 గంటల వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తమ ఆర్జీలను సమరి ్పంచాలన్నారు. సమస్య పరిష్కారంలో తమ పరిధిలో ఉంటే అందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంతోపాటు పారదర్శకంగా, జవాబుదారితనంతో ఆర్జీల పరిష్కారానికి సమస్య తీవ్రతను బట్టి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీ స్థాయిలో నెలకొన్న మిషన్ భగీరథ తాగునీటి నిర్వహణ, సరఫరా, నూతన కనెక్ష న్లు, పారిశుద్యం, ప్రజారోగ్యం, వీధి దీపాలు, చేయూత పెన్షన్లు, ఇండ్ల నిర్మాణాల అనుమతులు, రైతు తదతర పథకాలకు సంబందించిన దరఖాస్తులను విన త ుల ద్వారా జూలై 4నుండి స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాలలో స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు.

# కెవికెకు రాష్ట్ర స్థాయి అవార్డులు

*త్రిపురారం, 29జూన్, (ప్రభాతవార్త:*



మండలంలోని కంపసాగర్ పరిధిలో గల కృషి విజ్ఞాన కేంద్రం పుష్కర కాలంగా రైతులకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా రెండు రాష్ట్రస్థాయి ప్రోత్సాహక అవార్డులకు ఎంపిక కావడం హర్షనీయమని కెవికె కాం ర్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం సా ్థనికంగా ఆయన విలేకరులతో మా ట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని రాజమ ండ్రిలో ఈ నెల 25నుండి 27 వరకు నిర్వహించిన వార్షిక జోనల్‌వర్క్ షాప్‌లో స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అందిస్తున్న సేవల్లో భాగంగా రైతుల సమాచార సేకరణలో మొదటిది, నేరుగా వరి విద్య పద్ధతిని విస్తరింపజేయడంలో కృషికి రెండవ అవార్డులు స్వీకరించడం సంతోషకరమన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 72 కృషి విజ్ఞాన కేంద్రాల ప్రతినిధులు, భారత వ్యవసాయ పరిశోధన సంస్థ అటారిజోన్10 అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో అవార్డులు అందుకున్నట్లు ఆయన తెలిపారు. అవార్డులు అందుకోవడంపట్ల సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్, పల్లవి, రాములమ్మలు హర్షం వ్యక్తం చేశారు.

# గుండాలలో సాయి చందు వర్ధంతి వేడుకలు

*గుండాల (ప్రభాతవార్త:*

మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మాజీ గిడ్డంగుల చైర్మన్ వేద సాయి చందు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ మందడి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. సాయి చందు మరణం బీఆర్ఎస్ పార్టీకి, యావత్ తెలంగాణ ప్రాంతానికి తీరనిలోటని, తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాటలతో కీలక పాత్ర పోషించి ముఖ్యంగా యువతను ఉత్సాహంగా ఉద్యమంలో పాల్గొనే విధంగా కృషి చేసిన వ్యక్తిని కొనియాడారు. అనంతారం ఎంపీటీసీ శ్రీశైలం, నాయకులు రాములు, శోభన్ బాబు, నరహరి ప్రసాద్ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లకు వేతనాలు పెంచాలి పనిభారం తగ్గించాలి



గరిడేపల్లి,జూన్ 29 ప్రభాతవార్త

రాష్ట్రంలో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల వేతనాలను పెంచాలని పనిభారం కూడా తగ్గించాలని సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్, కందగట్ల అనంతు ప్రకాశ్ డిమాండ్ చేశారు. మండలంలోని రాయినిగూడెం గ్రామంలో శనివారం జరిగిన అంగన్‌వాడీ టీచర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. చాలీచాలని వేతనాలతో పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో కుటుంబాలను పోషించుకోలేక అంగన్‌వాడీ టీచర్లు దుర్భర జీవితాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లను సిబ్బందిని ప్రభుత్వ ఇతర కార్యక్రమాలకు కూడా వినియోగించుకుంటు అదనపు పనిభారం మోపుతున్నారని తెలిపారు. పనిభారంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలైన పోషణ్ ట్రాకర్ ఆప్ ఆన్‌లైన్ సర్వీస్‌లు, కుటుంబ సర్వేలు, మిషన్ భగీరథ సర్వేలు, బిఎల్‌వోలుగా వినియోగించుకుంటు పనిభారం మోపుతున్నారని తెలిపారు. గత కొంత కాలంగా గ్యాస్ కూరగాయల బిల్లులు, టిఏ డిఏ పెండింగ్ బిల్లులు నెలల తరబడి ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. శాఖా పరమైన పనులే కాకుండ ఇతర పని భారం పెంచడం వల్ల పై అధికారుల ఒత్తిడి వల్ల తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కీతవారిగూడెం అంగన్‌వాడీ సెక్టారు కమిటిని ఎంపిక చేశారు. రాచమళ్ల నాగమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యక్షురాలుగా రాచమళ్ల నాగమణి, కార్యదర్శిగా వంశీప్రియ, ఉపాధ్యక్షులుగా మొదాల పద్మ, సహాయ కార్యదర్శిగా బుజ్జి, కోశాధికారిగా ఎల్లమ్మలను ఎన్నుకున్నారు.

# ఎందరో క్రీడా విద్యార్థులను తీర్చిదిద్దిన యోధుడు హనుమంతుడు

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

## ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,ఎంఈవో రాములు నాయక్

నూతనకల్,29జూన్,ప్రభాతవార్త:



తన పదవి కాలంలో ఎందరో క్రీడా విద్యార్థులను తీర్చిదిద్దిన యోధుడు,కార్యసాధకుడు,విద్యార్థుల భవిష్యత్తును తన లక్ష్యంగా ఎంచుకోని,ఎందరో విద్యార్థులకు ఉజ్వల భవిషత్‌ను అందించిన వ్యకినత శక్తి పిడి తూము హనుమంతరావు అని ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,మండల విద్యాధికారి రాములు నాయక్‌లు అన్నారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పని



చేస్తున్న హనుమంతరావు ఉద్యోగ విరమణ కార్యక్రమం మండల కేంద్రంలోని ఐఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఉద్యోగ పదవి విరమణ తప్పనిసరి అని అన్నారు.ఈ సందర్భంగా వారు చేసిన పనులను గుర్తు చేసుకొని కొనియాడారు.తన దగ్గర విద్య నేర్చిన విద్యార్థులు తనతో పని చేసిన తోటి ఉపాధ్యాయులు అందరూ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేయడంతోపాటు హనుమంతరావును రథంపై ఊరేగింపుగా తీసుకెళుతూ,ఆ రథాన్ని విద్యార్థులందరూ లాగడం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుదాకర్‌రెడ్డి,ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి,తోటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 29 ప్రభాతవార్త



నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీలక్ష్మి శ్రీనివాస పద్మ సీడ్స్, శ్రీలక్ష్మి ఫెర్టిలైజర్స్ షాపులను ఆయన తనిఖీ చేసి మాట్లాడుతూ విత్తనాలు విక్రయించే ఫెర్టిలైజర్స్ షాపులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని కోరారు. షాపుల్లో నకిలీ విత్తనాలు అమ్మినట్లు తేలితే షాపు లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు. షాపుల ఎదుట స్టాక్‌బోర్డు తప్పనిసరిగా ఉంచాలని, అమ మ్మకం, కొనుగోలు రిజస్టర్లు నిర్వహించాలని సూచించారు. అనంతరం పట్టణంలోని గుర్రం సత్యనారాయణరెడ్డి పంట పొలంలో సాగు చేస్తున్న జీలుగు పంటను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సంధ్యారాణి, ఏవో స్వర్ణలు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

## హెచ్‌ఎం పి.జయవాణి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 29 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని హుజూర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.జయవాణిదేవి అన్నారు. శనివారం పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 60 అడ్మిషన్లు రావడంతో విద్యార్థులతో 60సంఖ్యను సూచిస్తూ మానవహారం నిర్వహించి విజయసంకేతాలతో సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలలో, ప్రమోషన్లలో పాఠశాలకు అన్ని సబ్జక్టులకు సంబంధించి టీచర్లు వచ్చారని, విద్యార్థులకు చ దువులో మెళకువలు నేర్పించి రాణించేలా మంచి ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీదేవి, వెంక టేశ ్వర్లు, ప్రభాకర్‌రావు, ప్రసాద్, విజయలక్ష్మి, అన్వేష్, శేషగిరి, అస్మాముబిన్, జనార్దన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సుజాత, శేఖర్, మున్నీబేగం, నాగేశ్వరరావు, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శానంపూడి

గరిడేపల్లి,జూన్ 29 ప్రభాతవార్త



మండలంలోని తాళ్లమొల్కాపురం గ్రామానికి చెందిన విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేటర్ మండవ నాగేశ్వరరావు విద్యుత్ షాక్‌తో ఇటీవల చనిపోయారు. నాగేశ్వరరావు కుటుంబాన్ని శనివారం హుజుర్‌నగర్ మాజి శాసనసభ్యులు బిజెపి నాయకులు శానంపూడి సైదిరెడ్డి పరామర్శించారు. నాగేశ్వరరావు విద్యుత్ ప్రమాదంలో చనిపోవటం ఎంతో బాధాకరమన్నారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందచేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కుక్కడపు వెంకటేశ్వర్లు, నర్సింగ్ సైదులు, ఎడవెల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండవ సత్యం, కర్నాటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక


నూతనకల్,29జూన్,ప్రభాతవార్త:



నేడు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న మండల సర్వసభ్య సమావేశానికి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ హాజరు కానున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుదాకర్‌రెడ్డి తెలిపారు .శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ గ్రామాలలో చేప ట్టిన అభివృద్ధి పనులు,నెలకొని ఉన్న సమస్యల సత్వర పరిష్కారం దిశగా అధికారులకు తగు సూచనలు ఇచ్చేందుకు ఎమ్మెల్యే విచ్చేయనున్నట్లు తెలిపారు.కావున కాంగ్రెస్‌పార్టీ నాయకులు,మాజీ సర్ప కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్‌యుఐ అనుబంధ సంఘాల నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## దాతల సహకారం అభినందనీయం

నూతనకల్,29జూన్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని అలుగునూరు గ్రామానికి చెందిన బంటు క్రాంతి కుమార్,మాజి ఉప సర్పంచ్ పోడేటి ప్రదీప్,బంటు బద్రిలు ప్రాథమిక పాఠశాలకు 10 కుర్చీలను ,ఒక మైక్ సెట్‌ను శనివారం బహుకరించారు.ఈ సందర్భంగా దాతలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివయ్య అభినందించి మాట్లాడారు. దాతల సహకారం అభినందనీయమని పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించినట్లయితే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించబడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య,రుద్ర మహేందర్,సరిత,సిఆర్‌పి రవీందర్,శ్రీను,ముత్తయ్య,విద్యార్థిని విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పాఠ్యపుస్తకాలను అమ్ముతున్న జేఎంజే పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



ఆలేర్రు (ప్రభాతవార్త): ఆలేరు పట్టణంలో ఉన్నా అక్రమంగా పాఠ్యపుస్తకాలను అమ్ముతున్న జెఎంజె పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గంగాధర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిబంధనలు పాటించకుండా పాఠ్యపుస్తకాలను విక్రయం చేస్తూ విద్యార్థులను దోపిడీ చేస్తున్న జేఎంజే స్కూల్, యాజమాన్యం మార్కెట్‌లో రూ.500 నుండి రూ.600లకు విక్రయించే పాఠ్యపుస్తకాలను సదరు యాజమాన్యం రూ.1000 అమ్ముతున్నారని అన్నారు. బీసీ కాలనీలోని మెయిర్ రోడ్డుపై అద్దె భవనంలో పాఠ్య పుస్తకాల వ్యాపారం చేస్తున్నప్పటికీ సంబంధిత విద్యాధికారులు చోద్యం చూస్తున్నారు, జిల్లా విద్యాధికారికి సమాచారం ఇచ్చినప్పటికీ వారు స్పందించకుండా స్థానిక ఎంఈఓకి సమాచారం ఇవ్వమని అన్నారు. ఆలేరు మండల విద్యాధికారి జె.కృష్ణ ఫోన్లో విషయం తెలుపగా పాఠ్యపుస్తకాలు అమ్మడం మాకు తెలియదు, అవి ఏ స్కూలుకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు మాకు తెలియదని, మేము ఏమి చేయలేము అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. పాఠ్యపుస్తకాలు విద్యార్థుల యూనిఫామ్‌లు స్కూలు యాజమాన్యం విక్రయించవద్దని, విద్యార్థులు తల్లిదండ్రులు తమకు తోచిన వారి దగ్గర కొనుగోలు చేసుకునే హక్కు ఉందని చట్టం చెబుతున్నప్పటికీ విద్యాధికారుల కనుసన్నల్లోనే ఈ దోపిడీ జరుగుతుందని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆలేరు పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో స్కూల్ యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాల పేరుతో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాల అమ్మకాలను మేమే అడుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాసుల నరేశన, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, ఆలేరు మండల ఉపాధ్యక్షుడు కాముని ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.




## తుర్కలషాపురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం



గుండాల (ప్రభాతవార్త): మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి, ప్రతి పౌరునికి అన్ని రకాల హక్కులను వాడుకునే విధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పౌరులు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, కులవివక్షతకు గురైన వారు గ్రామాలలో ఉన్నట్లయితే ఎలాంటి సమస్యలైన పరిష్కారం చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి వరమేశ్వర్, పంచాయతీ కార్యదర్శి రాములు నాయక్, ఏపీఓ ఇమ్మానియేల్, జూనియర్ అసిస్టెంట్ యాదగిరి, కానిస్టేబుళ్లు సైదులు, ప్రశాంత్, ప్రవీణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతి జీవనమే సుస్థిర ఆరోగ్యం



భువనగిరి రూరల్ (ప్రభాతవార్త): ప్రకృతిలో మమేకమై జీవనం కొనసాగించడం వల్ల మానవ ఆరోగ్యం సుస్థిరంగా ఉంటుందని డాక్టర్ రామచంద్ర అన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆరోగ్య సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. పడించే పంటలపై విపరీతమైన క్రిమిసంహారక మందులను వాడడం వల్ల మనం తదినే ఆహార పదార్థాలు విషతుల్యమై తత్కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ఆరోగ్యం కొరకు ప్రకృతి వైద్యాన్ని ఒక ఉద్యమం లాగా కొనసాగించడం కోసం ఇబ్రహీంపట్నంలో వినోబా గ్రామం ద్వారా నేలకొండపల్లిలో ప్రకృతి వైద్యశాలలు నడిపిస్తూ ఉచిత వైద్యాన్ని అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మెరుగు మధు, జీజీఎఫ్ జిల్లా అధ్యక్షులు మాటూరి అశోక్, ప్రధాన కార్యదర్శి కొత్త బాలరాజు, మహిళా అధ్యక్షురాలు సురివి లావణ్య శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ అధ్యక్షులు ఎండి.సలావుద్దీన్, యువజన అధ్యక్షులు పులి వెంకటేష్, పోతంశెట్టి మంజుల, ఎంపీపీ నరాల నిర్మల, జడ్పీటీసీ బీరు మల్లయ్య, అప్పారావు, మచ్చ కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాల సంఘం చైర్మన్‌గా గవ్వల గంగరాజు



గుండాల (ప్రభాతవార్త): మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ పాల సంఘం చైర్మన్ గాగవ్వల గంగరాజును డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మూడు డైరెక్టర్లు ఖాళీ కావడంతో వారి స్థానంలో డైరెక్టర్లుగా మత్యం సోమయ్య, బాకీ రామ నర్సయ్య, గవ్వల గంగరాజును ఎన్నుకున్నారు. డైరెక్టర్లందరూ కలిసి గవ్వల గంగరాజును నూతన పాల సెంటర్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లయ్య, రమేష్, బందారు శ్రీను, మేడ రామచంద్రం, కోట్ల బిక్షం, సంపత్ రాజిరెడ్డి, పాల సెంటర్ సభ్యులు పాల్గొన్నారు.

## బొగ్గు గనుల వేలం పాటను నిరసిస్తూ కలెక్టరేట్ ముందు ధర్నా

**-ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసే బీజేపీ ప్రభుత్వ విధానాలు నశించాలి**

**-కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వేలంపాటను నేరుగా నిర్వహించడం దారుణం**



భువనగిరి రూరల్ (ప్రభాతవార్త): మంచిర్యాల జిల్లాలో శ్రావణపల్లిలో ఉన్న బొగ్గు గనులను బీజేపీ ప్రభుత్వం వేలంపాటలో ప్రైవేటు రంగానికి అప్పజెప్పాలని చూస్తుందని, దీనిని వెంటనే ఆపాలని కేంద్ర సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నాలో వారు మాట్లాడుతూ.. తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ అని, మన రాష్ట్రం నుండి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలంపాటను ప్రారంభించడం దారుణమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచవుకగా ప్రైవేట్ పరం చేయాలని బీజేపీ చూస్తుందని వారన్నారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, దోనూరి నర్సి రెడ్డి, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## జీనియస్ స్కూల్‌లో గ్రీన్ డే వేడుకలు

భువనగిరి రూరల్ (ప్రభాతవార్త): జీనియస్ హై స్కూల్‌లో శనివారం ఏర్పాటు చేసిన గ్రీన్ డే సందర్భంగా వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాలైన మొక్కలను ఇంటి వద్ద నుండి తీసుకొని వచ్చి పాఠశాల ఆవరణలో నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బి.స్వర్ణలత మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలని అన్నారు. మొక్కలు పెంచడం వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చని అదేవిధంగా స్వచ్ఛమైన గాలి, నీరు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో జి.రవి, అకాడమిక్ ఇంచార్జ్ జయేశ్ పాటిల్, పిఈటీ శ్రీకాంత్, ఎన్.రమేష్, ఉపాధ్యాయ బృందం ఎం.తులసి, స్వాతి, దీపరెడ్డి, అలివేలు మంగ, సాయిరాణి, భార్గవి, భవాని, విద్యార్థులు పాల్గొన్నారు



## డాక్టరేట్ అందుకున్న ర్యాకల శ్రీనివాస్



భువనగిరి రూరల్ (ప్రభాతవార్త): మండల పరిధిలోని రాజాపూర్ గ్రామానికి చెందిన ర్యాకల శ్రీనివాస్ గత కొంతకాలంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న సందర్భంగా తమిళనాడు రాష్ట్రంలోని హోసూర్‌కు చెందిన ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ యూనివర్సిటీ వారు ర్యాకల శ్రీనివాస్ చేస్తున్న సేవలను గుర్తించి శనివారం వారికి గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్‌ను యూనివర్సిటీ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి డాక్టరేట్‌ను ప్రధానం చేసిన ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ యూనివర్సిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నా సేవ భావాలను ఎల్లప్పుడూ అందిస్తానని సభా పూర్వకంగా తెలియజేసుకున్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

భువనగిరి రూరల్ (ప్రభాతవార్త): భువనగిరి పట్టణ పరిధిలోని పగిడిపల్లి, తాత నగర్‌లో సమస్యల పరిష్కరించాలని తోటకూర వెంకటేష్ ఆధ్వర్యంలో శనివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. పోతనక్ ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, ఎన్ఎస్‌యుఐ ఉపాధ్యక్షులు నోముల తరుణ్, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, వడిగం శ్రీనివాస్, రేగుల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

## పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్‌రెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 29 ప్రభాతవార్త





తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల సాధనకు కృషి చేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం హుజూర్‌నగర్ ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో జూన్ మాసంలో జన్మించిన సుమారు 20 మంది పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులతోపాటు పెన్షనర్లకు మొత్తం నాలుగు డిఏలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా పెన్షనర్లకు హెల్త్ కార్డులు ఇప్పించేందుకు సంఘం ఆధ్వర్యంలో తీవ్ర కృషి జరుగుతున్నట్లు తెలిపారు. ప్రాథమిక సభ్యులు సమస్యల సాధనకు రాష్ట్ర సంఘం పిలుపు ఇచ్చినపుడు విధిగా ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకలు జరుపుకున్న పెన్షనర్లకు శాలువాతో సత్కరించి మెమోంటోలు అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్‌రెడ్డి, బొల్లు రాంబాబు, స్థానిక సంఘం నాయకులు చెన్నా సోమయ్య, కొప్పుల వీరారెడ్డి, లక్ష్మారెడ్డి, కోటయ్య, మొయినుద్దీన్, ఎం.ఎస్.ఎన్.రాజు, చంద్రశేఖర్, ధర్మారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## అంగన్వాడి కేంద్రానికి స్పీకర్ బహుకరణ

నేరేడుచర్ల జూన్ 29 ప్రభాతవార్త




పెంచికల్‌దిన్న అంగన్వాడి -2 కేంద్రానికి మాజీ సర్పంచ్, క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకర క్రాంతికుమార్ శనివారం స్పీకర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు ఆట పాటలలో నైపుణ్యం, స్టేజి ఫియర్ లేకుండా మాట్లాడేందుకు పిల్లలకు స్పీకర్, సౌండ్ బాక్స్ ఉపయోగపడుతుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లంశెట్ల లచ్చయ్య, సుంకర శ్రీరామ్మూర్తి, అంగన్వాడి టీచర్ మర్రి సైదమ్మ, ఆయా గుడిపూడి కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయుడి చేయూత

నేరేడుచర్ల జూన్ 29 ప్రభాతవార్త




నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయులు జి.వీరారెడ్డి చేయూతనందించారు. శనివారం రూ.3 వేల విలువైన చేతి రాత పుస్తకాలను అందజేయగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు 6, 7వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుదలకు భాషా పరిజ్ఞానం తప్పనిసరి అని పిల్లలు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మూడు భాషల్లో ధారళంగా చదవడం, చక్కగా రాయగలిగేందుకు చేతిరాత పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని, 6, 7వ తరగతుల్లో విద్యార్థులకు చేతిరాత పుస్తకాలు అందించి తర్ఫీదు అందిస్తున్నామని, దీనికై సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పి.వీరబాబు, ఎం.జానకి, రాములు, ఎం.నాగమణి, హుశ్రున్, ఎన్.వెంకటేశ్వర్లు, టి.రామ్మూర్తి, భూక్య బికోజి, ఎం.బాలు, ఎం.సైదులు, రషీద్‌ఖాన్, శౌరి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నర్సింహారావు, మాధవి, ఎం.యాదగిరి, కృష్ణ ప్రసాద్, లాల్, విజయలక్ష్మి, సరస్వతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి పదవి సంపత్‌కుమార్‌కి ఇవ్వాలి

### బార్గవ్ సైదులు

నేరేడుచర్ల జూన్ 29 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి పదవిని డాక్టర్ సంపత్‌కుమార్‌కి ఇవ్వాలని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి పదవి మార్పు అనివార్యమైన నేపద్యంలో పార్టీలో అన్ని విధాలా సమర్థుడైన మాదిగ సామాజిక వర్గానికి చెందిన దళితజాతి ముద్దుబిడ్డ డాక్టర్ సంపత్‌కుమార్‌కు ఆ పదవి ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల వారు పదోన్నతులు పొందారని దళిత (మాదిగ) సామాజిక వర్గానికి చెందిన వారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే డాక్టర్ సంపత్‌కుమార్‌కు తెలంగాణ పిసిసి పదవి ఇచ్చి అధిష్టానం న్యాయం చేయాలని కోరారు.

## జర్నలిస్ట్ ఎలక సైదులు మృతి తీరని లోటు

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 29 ప్రభాతవార్త



జర్నలిస్ట్ ఎలక సైదులు మృతి తీరని లోటని పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తన్నీరు మల్లికార్జున్‌రావు అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో జరిగిన ఎలక సైదులు దశ దిన కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని దివంగత ఎలక సైదులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ ప్రాంతంలో జర్నలిస్ట్‌గా ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిదిగా, పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఆయన కృషి గొప్పదన్నారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండదండలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, గల్లా వెంకటేశ్వర్లు, జక్కుల మల్లయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, మన్సూర్‌అలీ, అజీజ్‌పాషా, సమ్మెట సుబ్బరాజు, జడ అంజియాదవ్, తండు హరికృష్ణగౌడ్, అయిల వెంకన్నగౌడ్, మేళ్లచెరువు ముక్కంటి, కస్తాల సైదులు, రెడపంగు రాము, యడవెల్లి వీరబాబు, కోలపూడి యోహాన్, ముశం సత్యనారాయణ, వల్లపుదాసు కృష్ణ, సైదామేస్త్రీ, క్రాంతికుమార్, కందుకూరి రాము, దగ్గుపాటి బాబూరావు, గౌడ సంఘ నాయకులు వట్టికూటి రామారావుగౌడ్, బెల్లంకొండ అమర్‌గౌడ్ తదితరులు నివాళులర్పించారు.

## సీజనల్ వ్యాధుల నివారణ పట్ల వైద్య సిబ్బంది శ్రద్ధ చూపాలి

మేళ్లచెరువు జూన్ 29 ప్రభాతవార్త

స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం జరిగిన మండల స్థాయి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తల సమావేశంలో డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రారంభమైనందున నివారణ పట్ల వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. డెంగీ, మలేరియా, వివిధ రకాల జ్వరాలు సంక్రమిస్తున్నందున ప్రజలకు వెంటనే ప్రాథమిక దశలోనే సరైన చికిత్స అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. . మురికి కాలువల్లో, ఇండ్లలో దోమలను నివారించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, దోమల వల్ల అనేక రకాలైన వ్యాధులు సంభవిస్తున్నాయన్నారు. ఆరోగ్య సమస్యల గురించిన వైద్య సేవల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో అన్నిగ్రామాల వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 29 ప్రభాతవార్త

భారత రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను తెలుసుకొని సమాజం పట్ల మనకున్న బాధ్యతలను సక్రమంగా పాటించాలని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలపరిధిలోని గోపాలపురంలోని ఎస్సీ కాలనీయందు సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తికి సమాన హక్కులు ఉన్నాయనే విషయం తెలుసుకోవడం అవసరం అన్నారు. హక్కుల ఉల్లంఘన జరిగినపుడు చట్టపరంగా రక్షణ పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ప్రత్యేక అదికారి పి.కమలాకర్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ, ఎంపిటిసి రాజు, మాజీసర్పంచ్ శాసనాల నాగసైదయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో అందరు పాల్గొనాలి

మేళ్లచెరువు జూన్ 29 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన మండల స్థాయి గ్రామ పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో ఎంపిడివో అజ్గర్ అలీ మాట్లాడుతూ జూలై 2వ తేది మంగళవారం ఉదయం 10గం.లకు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మండల ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని, సమావేశంతో పాటు ఎంపిపి, వైస్ ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసిలకు వీడ్కోలు సన్మానోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండలంలోని అన్ని గ్రామాల ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, సహకార సంఘాల ఛైర్మన్లు, అన్ని శాఖల అధికారులు, అన్ని శాఖల సిబ్బంది, అన్ని పార్టీల ముఖ్య నాయకులు, అన్ని పాఠశాలల కమిటిల సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలి

**-సాదాసీదాగా చివరి సర్వసభ్య సమావేశం ముగింపు**

**-ఎంపీపీ, జెడ్పీటీసీ, కోఆప్షన్‌లను ఘనంగా సన్మానం**

**-ఐదు సం వత్సరాలపాటు సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపిన ఎంపీపీ, జడ్పీటీసీ**

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండల అధ్యక్షులు ఎంపీపీ దర్శనాల అంజయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. నూతనంగా ఏర్పాటైన అడ్డగూడూరు మండలానికి ఎంపీపీగా ఎన్నికవ్వడం తన గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. మండల అభివృద్ధికి ఐదు సంవత్సరాలుగా సహకరించిన అధికారులకు ఎంపీపీ, జడ్పీటీసీ ధన్యవాదాలు తెలియజేశారు. సర్వసభ్య సమావేశం ఎటువంటి చర్చ లేకపోవడంతో చివరి సభ సదాసీదాగా



ముగిసింది. పట్టణ కేంద్రానికి చెందిన ఎంపీటీసీ భారతమ్మ భర్త ఇటీవల మరణించగా సంతాపం సూచకంగా ఒక నిమిషం మౌనం పాటించారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీ, కోఆప్షన్, ఎంపీటీసీలను అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ జ్యోతి అయోధ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు జోసెఫ్, ఎంపీడీవో శంకరయ్య, వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీ కోఆప్షన్ సభ్యులు ఆంటోని, ఎంపీటీసీలు బట్ట చిన్న వెంకటయ్య, పాశం యాదమ్మ, గూడెపు భారతమ్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిడమర్తి దుర్గయ్య ఆశయ సాధనకోసం కృషి చేయాలి

మోతె,29జూన్,(ప్రభాతవార్త):

సిపిఎం సీనియర్ నాయకులు పిడమర్తి దుర్గయ్య ఆశయ సాధనకోసం కృషి చేయాలని సిపిఎం మండల నాయకులు కంపాటి శ్రీనివాస్ అన్నారు.శనివారం సిపిఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సిరికొండ గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పిడమర్తి దుర్గయ్య సంతాప సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యులుగా హాజరైన పిడమర్తి లింగయ్య,గంట సోమన్న,స్వరాజ్యంలు మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో సిరికొండ గ్రామం ప్రముఖ పాత్ర పోషించిందన్నారు.ఆ గ్రామంలో పుట్టిన పిడమర్తి దుర్గయ్య సిరికొండ గ్రామంలో సిపిఎం పార్టీ బలోపేతం కోసం ఆయన నిర్వహించిన పాత్ర మరువలేనివన్నారు.తాను జీవితాంతం ఈ ప్రాంత రైతులు,పేదలు,వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం



కోసం నీతి నిజాయతీగా పని చేశారని ఆయన సేవలను కొనియాడారు.అనేక కష్ట నష్టాలు,దాడులు,నిర్బంధాలు ఎదురైనా కడవరకు సిపిఎం పార్టీలో కొనసాగి పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు.నేటి తరం ఆయన వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు.అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ నాయకులు కంపాటి జనయ్య,మీసాల వెంకన్న,కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు మండల కన్వీనర్‌గా దోసపాటి శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక

మోతె,29జూన్,(ప్రభాతవార్త):

సిఐటియు మోతె మండల కన్వీనర్‌గా మోతె మండల కేంద్రానికి చెందిన దోసపాటి శ్రీనివాస్‌ను శుక్రవారం రాఘవపురం ఎక్స్ రోడ్డులోని పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవ ఎన్నికున్నట్లు శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దోసపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.తన ఎన్నికకు సహకరించిన సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులుకు కృతజ్ఞతలు తెలియజేశా రు.తన తోపాటు మండల కమిటీ సభ్యులు గా చిట్యాల రవిచంద్ర (రాఘవపురం ఎక్స్ రోడు ),ఒగ్గు సైదులు( సంజీ వరెడ్డి(రాఘవపురం),గంట లక్ష్మణ్ (విబ లాపురం),ఎన్ నాగరాజు( కొత్తగూడెం),కె.వీరారెడ్డి(నామ వరం )ఎన్నుకున్నారు.



# శ్రీశైలం కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన దొంగరి గోపి కృష్ణ

పెన్‌పహాడ్,29జూన్,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని లింగాల గ్రామంలో శుక్రవారం అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందిన లోడంగి శ్రీశైలం కుటుంబానికి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు దొంగరి గోపికృష్ణ మానవత హృదయం చాటుకొని శనివారం రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన లోడంగి శ్రీశైలం యాదవ్ ఆకస్మిక మరణం తన హృదయాన్ని కలిచివేసిందని ప్రతి రోజు తనతో మాట్లాడేవాడని,తనతో సన్నిహితంగా ఉండేవాడని,ఎంతో మంచి వ్యక్తి ఇలా మృతి చెందడం కుటుంబానికి తీరని లోటన్నారు. బాధాతప్త హృదయంతో మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.కుటుంబ సభ్యుల బాధ కలిచివేసిందని,శ్రీశైలం ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.పరామర్శించినవారిలో పార్టీ నాయకులు జూకూరి గాంధీ,జూకూరి అంజయ్య, మామిడి చంద్రంగౌడ్,లోడంగి నాగేష్,తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం పెంచాలి

**సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ**

పెన్‌పహాడ్,29జూన్,(ప్రభాతవార్త):



అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం 21వేలు పెంచాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో కుటుంబాలను పోషించుకోలేక అంగన్వాడీ టీచర్లు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా పోషణ్ ట్రాకర్ ఎన్‌హెచ్‌టిఎస్ యాపుల ఆన్‌లైన్‌తో పాటు ప్రభుత్వ కార్యక్రమాలు ,కుటుంబ సర్వేలు,మిషన్ భగీరథ సర్వేలు బిఆఎల్ఓలుగా ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో వినియోగించుకుంటూ అదనపు పని భారం మోపుతున్నారని ,పని భారంవల్ల వారు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని అన్నారు.గత కొంతకాలంలో గ్యాస్, కూరగాయలు,టిఏ డిఏలు పెండింగ్ బిల్లులు నెలల తరబడి ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.శాఖాపరమైన పనులే కాకుండా ఇతర పని భారం పెంచడం సరైంది కాదని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# ఆజీంపేటలో పౌర హక్కుల దినోత్సవం

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆజీంపేట గ్రామంలో శనివారం అధికారులు పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ పౌర హక్కులపై అవగాహన కల్పించారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులపైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఉపేందర్, కార్యదర్శి స్వామి, ఆశ వర్కర్లు పద్మ, మాధుర్య, గ్రామస్తులు, పందుగ నరసింహ, ఇటికల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చాలి

అడ్డగూడూరు ప్రభాతవార్త:



దివ్యాంగులకు అసెంబ్లీ ఎన్నికల్లో 6వేల పెన్షన్ అందిస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జాతీయ వికలాంగుల జాతీయ ఐక్యవేదిక యాదాద్రి అధ్యక్షులు స్వరూపంగా ప్రకాష్ డిమాండ్ చేశారు. దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేమని డిమాండ్ చేస్తూ జూలై 3న జిల్లా కలెక్టర్ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని శనివారం మండలంలోని చౌల్లరామారాం, జానకీపురం దివ్యాంగులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దున్న వెంకటేష్, యాదగిరి, నాగయ్య, శ్రీనివాస్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం పనులను త్వరగా పూర్తిచేయాలి

మోత్కూరు ప్రభాతవార్త:

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని మెయిన్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ కాంట్రాక్టర్లను ఆదేశించారు. శనివారం మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని మెయిన్ రోడ్డు పనులను, డ్రైనేజీ, రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, పబ్లిక్ హెల్త్ డిఈ మనోహర్, ఏఈ సురేష్, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి

**హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 29 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ మండలపరిధిలోని అన్ని గ్రామాల్లో అధికారులు, గ్రామపంచాయితీ సిబ్బంది పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ఇటీవల డెంగ్యు కేసులు నమోదవుతుండటంతో ఎంపిపి గూడెపు శ్రీనివాస్ శనివారం ఆరోగ్యశాఖ అధికారులు, గ్రామ పంచాయితీ సిబ్బందితో కలిసి గ్రామంలో పారిశుధ్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీలలో మురికి నీరు నిల్వ ఉండి పారిశుధ్ధ్యం లోపించిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో మురికి కాలువలను శుభ్రం చేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిదంగా ప్రతి ఒక్కరు తమఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత,సిహెచ్‌వో పద్మ, కార్యదర్శి గిరిజాకుమారి, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరాజు, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసాపై రైతులతో అభిప్రాయ సేకరణ

**తుంగతుర్తి, జూన్ 20 ప్రభాతవార్త:**



రైతుబంధు(భరోసా) అమలుపై రైతుల అభిప్రాయ సేకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు శనివారం తుంగతుర్తి రైతు సేవా సహకార సంఘం నందు ప్రత్యేక సర్వసభ్య సమావేశం సింగిల్ విండో చైర్మన్, డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సూర్యాపేట జిల్లా సహకారం శాఖ డిప్యూటీ రిజిష్టర్ గజవెల్లి శ్రీనివాస్ రైతుల అభిప్రాయాలను సేకరించారు. రైతులందరూ 10 ఎకరాల వరకు ఉన్న రైతులందరికి రైతుభరోసా అమలు చేయాలని కోరినారు. వ్యవసాయం సాగు చేసే రైతుల భూములకే రైతుల భరోసా కల్పించాలని కోరినారు. వ్యవసాయానికి అనుగుణంగా లేని భూములను రైతు భరోసా నుంచి తొలగించాలని కోరారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిష్టర్ అశోక్, అడిటర్ రామచంద్రయ్య, జగ్గు నాయక్, బాలకృష్ణ, మనోహర్, లక్ష్మీప్రసన్న, సృజన, సొసైటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,సొసైటీ డైరెక్టర్లు పెండెం యాదగిరి, రామచంద్రు, మల్లయ్య, భిక్షంరెడ్డి, రవీందర్ రెడ్డి, యాకయ్య, ఇదప్ప, రామనర్సమ్మ వివిధ గ్రామాల రైతులు, సొసైటీ సిబ్బంది, యాదగిరి, మహేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన ఎన్నికల వాగ్ధానాలు అమలు చేయాలి

**పెద్దవూర, జూన్ 29 ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందర కార్మిక వర్గానికి ఇచ్చిన వాగ్ధానాలను వెంటనే అమలు చేయాలని సీఐటీయు జిల్లా అధ్యక్షులు సీహెచ్.లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పెద్దవూర మార్కెట్ యార్డులో సీఐటీయు మండల జనరల్ బాడీ సమావేశం డి.రామచంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర రాష్ట్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికి కనీస వేతనం అమలు చేస్తామని అర్హత కలిగినటు వంటి రంగాలలో కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా కార్మికుల హామీల గురించి కనీసం ఆలోచించే పరిస్థితి లేదని విమర్శించారు. జనరల్ బాడీ అనంతరం మండల సమన్వయ కమిటీ 21మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కనీ ్వనర్‌గా ఎస్‌కె.బషీర్, సభ్యులుగా లింగంపల్లి వెంకటమ్మ, సత్తెమ్మ, వి.ప్రభాకర్, ఎ.వెంకన్న, ఐ మల్లేష్, ఆర్.లచ్చు, బి.అంజి, ఎండి నూర్జహాన్, సీహెచ్ దుర్గయ్య, నాగమణి, దుబ్బ కృష్ణ, ఎం.అనురాధ, తరిభిక్షం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి, డీవైఎఫ్ఐ మండల నాయకులు తరి రామకృష్ణ, వివిధ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

**కొండమల్లేపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో దేవరకొండ డివిజన్ ఐఎన్‌టీయుసీ 327 యూనియన్ విద్యుత్ కార్మికుల ఆధ్వర్యలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఐఎన్‌టీయుసీ జెండాను ఆవిష్కరించిన అనంతరం జనప్రియా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఐఎన్‌టీయుసీ 327 యూనియన్ వారి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్, టీఆర్‌కెవీసీ సంఘం నాయకులు, ఐఎన్‌టీయుసీ సంఘం నాయకుల సమక్షంలో ఐఎన్‌టీయుసీ 327 యూనియన్‌లో చేరారు. అనంతరం ఎమ్మెల్యే ఐఎన్‌టీయుసీ 327 నాయకులు ఘనంగా గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ ఇనుగాల శ్రీధర్, డివిజన్ సెక్రటరీ ఎండీ.నిరంజన్ ఆలీ, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, దేవరకొండ పట్టణ అద్యక్షులు యునిస్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్, ఐఎన్‌టీయుసీ నాయకులు మురళీ, ఎంపీటీసీ జగన్ నాయక్, మాజీ ఎంపీటీసీ లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో నారీశక్తి మహిళల సామూహిక పారాయణం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి నారిశక్తి మహిళా సంఘ సామూహిక పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాళ్ల పద్మ, బిర్రు భాగ్యలక్ష్మి, రాపాక భాగ్యలక్ష్మి, పెంట రజిత భాయి, బచ్చలి అనిత, చామకూర అరుణ, బి.హిమ వర్షా, చిన్నం జయశ్రీ, మోక్ష, ఉప్పల స్వప్న తదితరులు ఉన్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. అనంతరం తీర్ధ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారిశక్తి మహిళలు చెప్పారు.



## ఘనంగా కంఠమహేశ్వరస్వామి పండుగ

**హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 29 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ మండలపరిదిలోని లక్కవరం గ్రామంలో గౌడ కులస్థుల కుల దైవమైన కంఠమహేశ్వరస్వామి పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు బోనాలు ఎత్తుకొని జలాభిషేకాలు నిర్వహించి స్వామివారి మొకుక్కలు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సైదులుగౌడ్, కారింగుల వెంకన్నగౌడ్, చెనగాని నాగయ ్యగౌడ్, గౌడ సంఘ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కెమెరా దినోత్సవం




**నేరేడుచర్ల జూన్ 29 ప్రభాతవార్త**

జాతీయ కెమెరా దినోత్సవాన్ని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల పట్టణంలో మూడు దశాబ్దాలుగా కెమెరా వృత్తిలోపని చేస్తున్న కురవెళ్ల (నీడ్) రవి, శ్రీనివాసరెడ్డి, మహేష్‌లకు శాలువాలు కప్పి పుష్పగుచ ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అద్యక్షులుచల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మదు, ప్రధాన కార ్యదర్శి జిలకర రామస్వామి, పూర్వ అద్యక్షులు కందిబండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాస్, నీలా శ్రీనివాస్, సభ్యులు గున్‌రెడ్డి సైదిరెడ్డి, ఎస్‌కె.యూసుఫ్, చిలకరాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరునికి వైభవంగా పల్లకీ సేవల ఉత్సవం

**మేళ్లచెరువు జూన్ 29 ప్రభాతవార్త**

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివా రం సందర్భంగా పల్లకీ సేవల ఉత ్సవం, అర్చనలు, విష్ణు సహస్ర నామపారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చె ట్లూరి వాసుదేవాచార్యులు అధిక సంఖ ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బేగంపేట పాల చైర్మన్‌గా రామస్వామి

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో పాల సొసైటీ నూతన చైర్మన్‌గా బొమ్మగాని రామస్వామి శనివారం ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా నాగయపల్లి నరహరి, నీల నర్సి ంహులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల సొసైటీ సభ్యులు, రైతులు, మాజీ చైర్మన్ తోట సత్తయ్య, సెక్రటరీ దేవనపల్లి గణేష్, ఎడ్ల ఇంద్రారెడ్డి, ప్యాట మల్లేశం, చిగుర్ల అంజయ్య, పిట్టల పోషయ్య, నీల నర్సి ంహులు, ఎడ్ల అచితనంద రెడ్డి, దేవి నర్సి ంహులు, చింత్తిగారి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు పథకం అమలుపై అభిప్రాయ సేకరణ

## జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్

**మిర్యాలగూడ, జూన్ 29 ప్రభాతవార్త**

రైతులకు పెట్టుబడి సాయంగా 'రైతుబంధు' పథకం ద్వారా అందించే ఆర్థిక సహాయాన్ని సవరించి పథకాన్ని నిజమైన సాగుదారులకు అందించేందుకు నిర్దేశించిన కార్యక్రమం అమలుపై రైతుల అభిప్రాయ సేకరణ స్వీకరిస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ అన్నారు. ఇందుకోసం శనివారం మిర్యాలగూడ మండలం తడకమళ్ల, అలగడప, మిర్యాలగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో అయా పాలక మండలి అధ్వర్యంలో ప్రత్యేక మహాజనసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి, సహకారశాఖ సహాయ రిజిస్ట్రార్ రాంబాయి, సీనియర్ ఇన్స్‌పెక్టర్ నారాయణస్వామిల అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సహకార, వ్యవసాయ శాఖల అధ్వర్యంలో ఈనెల 27న నిర్వహించిన రాష్ట్రస్థాయి టెలికాన్ఫరెన్స్ ఆదేశాలతో ఈనెల 29న నుండి వచ్చే నెల 4వరకు జిల్లాలోని 43 పాక్స్‌ల అధ్వర్యంలో ఈ సమావేశాలు నిర్వహించి పథకం అమలుపై అభిప్రాయ సేకరణలో భాగంగా సభ్యుల సూచనలు సలహాలు స్వీకరించి సంబంధిత రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలగడప పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, ఎ.ఓ గుర్రం సరిత, సిఈవోలు యాదగిరి, నర్సయ్య, మచ్చ లచ్చయ్య, ఎఇఓలు అజ్మీరా సైదులునాయక్, రమేష్‌నాయక్,షఫీ, స్వప్నరెడ్డి, డైరెక్టర్లు కాకునూరి రమేష్, వెంకటయ్య, యాత నాగమణి, సిహెచ్ వెంకట్రామయ్య, శ్రీనివాస్, సిబ్బంది సతీష్‌కుమార్, శ్రీనివాస్‌చారి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# పిసి మెహాలనోబిస్ సేవలు స్ఫూర్తిదాయకం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

సమీకృత జిల్లా అధికారుల సముదాయ సమావేశ మందిరంలో పిసి మెహాలనోబిస్ జయంతిని పురస్కరించుకొని 18వ జాతీయ గణాంక దినోత్సవమును ముఖ్య ప్రణాళికా అధికారి ఎల్.కిషన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిసి మెహాలనోబిస్ సేవలు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కోసం నిర్ణయం తీసుకోవడానికి డేటాను ఉపయోగించడం అనే అంశాన్ని ఎంచుకొని కృషి చేయడం జరుగుతుందని, సమాచార సేకరణలో నిబద్ధత పాటించాలని, నిత్య జీవితంలో గణాంకాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం డిస్ట్రిక్ట్ హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ 2022-23 పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి వి.శ్రీనివాస రావు, ఏ.వో.సుదర్శన్ రెడ్డి, లెక్చరర్ చింత లింగం, టీఎన్‌జీవోస్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, ఉప గణాంకాధికారులు ఏ.కిషన్, ఎం.రాజేష్, బాదే లింగయ్య, లోక్య, రామారావు, కోటేశ్వరరావు, శివలింగా ప్రసాద్, బాలాజీ, నరేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదులు నిరంతర విద్యార్థిలా ఉండాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి




**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

భువనగిరి కోర్టులో శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.జయరాజు ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ తరగతులు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఐలు రాజీషు అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. న్యాయవాదులు నిరంతర విద్యార్థిగా ఉండాలని, చట్టాల పట్ల దినదినం అవగాహన పెంపొందించుకోవాలని, కొత్త చట్టాలో కొన్ని మార్పులు అవసరమని, ఆ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని అన్నారు. శిక్షణ తరగతులకు హాజరైన సభ్యులందరికీ మూడు కొత్త చట్టాలతో ముద్రించిన లా బుక్కులను రాపోలు భాస్కర్ తల్లి స్మారకార్థం సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బువరి హరినాధన, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, నాగారం అంజయ్య, రాపోలు భాస్కర్, ఆలేరు ప్రెసిడెంట్ జూకంటి రవీందర్, ఎండి.రహీం, శ్రీకాంత్, గోదా వెంకటేశ్వర్లు, బార్ ఉపాధ్యక్షులు కలకుంట్ల జయ కృష్ణ, ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువు సోమయ్య, పాల్వంచ జగతయ్య, తడక మోహన్ బోల్లపెల్లి కుమార్, చింతల విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ అప్డేట్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రభాతవార్త, సూర్యాపేట:**

శనివారం జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన ఆధార్ అప్డేట్ కేంద్రంలో సీనియర్ సివిల్ జడ్జి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ పి.శ్రీవాణితో కలిసి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆధార్ డాక్యుమెంటేషన్ అప్డేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగులు ఆధార్ డాక్యుమెంటేషన్ అప్డేట్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శనివారం జరిగిన ఆధార్ డాక్యుమెంటేషన్ అప్డేట్ కార్యక్రమంలో మొత్తం కోర్టు సిబ్బంది 42 మంది వారి కుటుంబ సభ్యులు ఆధార్ డాక్యుమెంటేషన్ అప్డేట్ చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డిస్ట్రిక్ట్ మేనేజర్ గఫార్, కోర్టు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.


# తీగ లాగితే కదలనున్న డొంక




- విద్యాశాఖను కుదిపేసిన వార్త కథనం
- వార్త కథనానికి స్పందించిన కలెక్టర్ నారాయణరెడ్డి
- పూర్తి నివేదికను సమర్పించాలని డిఈవోకు ఆదేశాలు
- చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు పడరాని పాట్లు
- వివరాలపై ఆరా తీస్తున్న రాష్ట్ర విద్యాశాఖ అధికారులు

**చింతపల్లి, 29జూన్,ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో విద్యావాఖ విచిత్ర ప్రమోషన్లు అనే కథనంతో జిల్లా విద్యాశాఖను కుదిపేసినట్లు అయ్యింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించి ఉపాధ్యాయుల బదిలీల ప్రమోషన్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టింది...కాగా చింతపల్లి మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రమోషన్ల ప్రక్రియ కొనసాగినట్లు ప్రభాతవార్త స్పష్టమైన వివరాలతో కథనాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది.జిల్లా విద్యాశాఖ అధికారి చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి కొత్త పల్లవిని ఎంచుకున్నట్లు కొట్టొచ్చినట్లు కనబడుతోంది. నాలుగు నెలల క్రితం ఉపాధ్యాయుడు శివరంగాచారి చనిపోయినట్లు సమగ్ర వివరాలతో జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదిక ఇచ్చినప్పటికీ ఉపాధ్యాయుడు చనిపోయి 4 మాసాలు గడుస్తున్నా తనకు సదరు మండల విద్యాశాఖ అధికారుల నుండి నివేదిక అందలేదంటూ జిల్లా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించేలా డిఈవో మరో ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.వాస్తవ వివరాలను కప్పి పుచ్చుకోవడానికి తను చేసి తప్పును మండల విద్యాశాఖ అధికారిపై నెట్టివేసి కొత్త నాటకానికి తెర లేపడంతో మరింత గందరగోళ పరిస్థితికి దారి తీసింది.ఈ విషయంపై రాష్ట్ర విద్యాశాఖ అధికారులు శుక్రవారం సాయంత్రం ఆరా తీసినట్లు సమాచారం.నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ప్రమోషన్‌లపై సమగ్ర విచారణ జరిపిస్తే మరిన్ని అవకతవకలు లేకపోలేదు....


TENTATIVE VACANCIES AS ON 01.06.2024 - NALGONDA DIST.



# ప్రజావాణిలోనే ఫిర్యాదుల సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూన్ 29:**

తదుపరి వచ్చే సోమవారం నుండి జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సోమవారం నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చి ఫిర్యాదుల సమర్పించాలనుకోనే ఫిర్యాదుదారులు సంబంధిత మండలాలలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలోనే ఫిర్యాదుల సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు దీనిని దృష్టిలో ఉంచుకొని ఫిర్యాదులను సమర్పించాల్సిందిగా కోరారు.

